మెరిసే దంతములకు
మరియు ఆరోగ్యమైన చిగుళ్ళకు
సాధనా దాసన్
ఆంధ్రకు సోల్ స్పెషలిస్టులు :
శ్రీనివాసా మెడికల్ & స్టోర్స్ మార్కెట్
రేపల్లె, గుంటూరు జిల్లా (ఎ. పి.)

304102

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణా స్త్రీల రోగానికి
బాలప్రాశ బిడ్డల టానిక్కు
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం (ప్రై.) లిమిటెడ్
100, డి.ఎన్ రోడ్, మదరాసు 17

ఉదయం ✱ ఆదివారం విజయవాడ సోమవారం 24—1—1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 290 6 పుటలు వెల 16 పైసలు పోస్టేజీ ఉచితం 2 పైసలు మొత్తం 18 పైసలు

బంగ్లాదేశ్‌కు యుగోస్లావియా గుర్తింపు

భుట్టోకు, షేక్ ముజిబ్‌కు టిటో లేఖలు

ఇది చాలా ముఖ్యమైన పరిణామమని ఢిల్లీలోని బంగ్లా దౌత్య ప్రతినిధి వ్యాఖ్య

యుగోస్లావియా, జనవరి 23: బంగ్లాదేశ్‌తో దౌత్య సంబంధాలు నెలకొల్పాలని యుగోస్లావియా నిర్ణయించినదని విన్నారు. ప్రభుత్వ అధికార ప్రకటన వెలువడింది.

యుగోస్లావియా ఫెడరల్ కార్యవర్గ మండలి బంగ్లాదేశ్‌ను గుర్తించాలని నిర్ణయించినట్లు యుగోస్లావ్ వార్తాసంస్థ 'టాంజగ్' ప్రకటించింది. ఇతర వివరాలు వెల్లడికాలేదు.

యుగోస్లావియా అధ్యక్షుడు టిటో పాక్ అధ్యక్షుడు భుట్టోకు, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్‌కు లేఖలు వ్రాసినట్లు అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఈ లేఖలలో ఉన్న అంశాలు తెలియరాలేదు.

బంగ్లాదేశ్ ప్రతినిధి హర్షం

న్యూఢిల్లీ, జనవరి 23: బంగ్లాదేశ్‌ను గుర్తించాలని యుగోస్లావియా తీసుకున్న నిర్ణయం పట్ల ఢిల్లీలోని బంగ్లాదేశ్ దౌత్య ప్రతినిధి శ్రీ హెచ్. ఆర్. చౌధురి నేడు ఒక ప్రకటనలో హర్షం తెలిపారు.

ఏయే రాజ్యాలతో యుగోస్లావియా ముఖ్యమైన దేశం కావడం వల్ల దౌత్య సంబంధాల ఏర్పాటు మంచి ఫలితాలు రాగలవని ఆయన అన్నారు.

యుగోస్లావియా చర్య వల్ల బంగ్లాదేశ్ విదేశాంగ విధానానికి మంచి బలం చేకూరినట్లయినదని శ్రీ చౌధురి పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ దౌత్య ప్రతినిధి శ్రీ చౌధురి ఢాకాలో సంభాషణల జరిపి నిన్న రాత్రి ఢిల్లీకి తిరిగి వచ్చారు.

నేటి ఉదయం యుక్కడి పశ్చిమజర్మనీ విదేశాంగ మంత్రి శ్రీ వాల్టర్ స్కీల్‌ను కలుసుకున్నారు.

స్కీల్‌తో తన చర్చలు నిర్మాణాత్మకంగాను, ప్రయోజనకరంగాను కలవని ఆయన తెలిపారు.

యుగోస్లావియా తీసుకున్న నిర్ణయం త్వరలో అమలులోకి రాగలదని తాను ఆశిస్తున్నానన్నారు.

భారత్, పాక్‌ల మధ్య యుద్ధం జరిగినప్పుడు కాల్పుల విరమణ జరగాలని సమితి పక్ష ప్రతినిధి సభలో వచ్చిన తీర్మానాన్ని యుగోస్లావియా బలపరచినందున, బంగ్లాదేశ్‌ను అది యిప్పుడు గుర్తించడం ముఖ్య పరిణామమని తాను అన్నారు.

పాకిస్తాన్‌లో భాగంగా ఉండే విధి ఒక పద్ధతిలో పాక్ బంగ్లాదేశ్‌ల మధ్య పరిష్కారం కుదరాలని యుగోస్లావియా మొదట్లో సూచించింది. కాని యిప్పుడు షేక్ ముజిబ్ తన వైఖరి మార్చుకున్నది.

నిన్న 26 నుంచి ఫిజిబరి ఒకటవ తేదీలోగా మరికొన్ని దేశాలు బంగ్లాదేశ్‌ను గుర్తించగలవని దౌత్య పరిశీలకులు భావిస్తున్నారు.

—:o:—

టర్కీలో భుట్టో 2 రోజుల పర్యటన

అంకారా, జనవరి 23: టర్కీ నాయకులతో రాజకీయ చర్చలు జరుపటానికై టర్కీలో రెండు రోజుల పాటు అధికార పర్యటన జరుపటానికై పాకిస్తాన్ అధ్యక్షుడు జుల్ఫికరలీ భుట్టో సోమవారం అంకారా వెడుతున్నారు.

శ్రీ భుట్టో వెంట 10 మంది సభ్యులు గల ప్రతినిధివర్గం వెడుతున్నది. పాక్ అధ్యక్షుడు టర్కీ ప్రధానితోను, విదేశాంగ మంత్రితోను సంభాషణలు జరుపుతారని పాక్ విదేశాంగ శాఖ ప్రకటించింది.

టర్కీలో పర్యటన తరువాత శ్రీ భుట్టో లిబియా, అల్జీరియా, మొరాక్కో దేశాలను కూడ సందర్శించగలరని భావిస్తున్నారు.

—:o:—

పాక్‌లో బెంగాలీలు

బంగ్లాదేశ్‌కు రప్పించడానికి కృషి

ఢాకా, జనవరి 23: పశ్చిమపాకిస్తాన్‌లో వున్న బెంగాలీలందరినీ బంగ్లాదేశ్‌కు తిరిగి తీసుకురావడానికి గట్టిగా కృషి చేయుగలమని బంగ్లాదేశ్ సైనిక దళాల ప్రధానాధికారి కర్నల్ ఎమ్. ఎ. జి. ఉస్మానీ నిన్న ఇక్కడ చెప్పారు.

పశ్చిమ పాక్ సైనిక దళాలలో వున్న బెంగాలీలను కూడ స్వదేశానికి రప్పించడానికి తామ. కృషి చేస్తామన్నారు.

బెంగాలీలందరినీ సురక్షితంగా బంగ్లాదేశ్‌కు తీసుకురావడానికి ఏర్పాటు చేస్తామన్నారు.

బంగ్లాదేశ్‌కు రు. 13 కోట్లు భారత్ సహాయం

ధ్వంసమైన రైలు మార్గాల పునర్నిర్మాణానికి

ఢాకా, జనవరి 23: పూర్తిగా ధ్వంసమైపోయి ఉన్న బంగ్లాదేశ్ రైలుమార్గాల పునర్నిర్మాణం నిమిత్తం భారత్ 13 కోట్ల రూపాయల ఋణసహాయం అందజేయుటానికి అంగీకరించింది.

బంగ్లాదేశ్‌లో విద్యుత్ సరఫరా ఉత్పత్తి కేంద్రాలు చాలా గట్టిదెబ్బతినివున్నాయి. భారత్ వీటి వివరాలు కనుగొని, విద్యుత్ సంపత్తి యంత్రాలను సమకూర్చుటానికి నిర్ణయించుకున్నది.

నౌకారంగంలో రతదేశం చెయుదగిన సహాయం కూడ నేడు సమీకరించబడ్డది.

బంగ్లాదేశ్‌కు వచ్చిన భారత వాణిజ్య ప్రతినిధివర్గానికి నాయకునిగా వచ్చిన భారత ఆర్థిక వ్యవహారాల ప్రధాన సలహాదారు అయిన డాక్టర్ అశోక్ మిత్రా ఈ విషయం గత రాత్రి ప్రకటించారు.

కొన్ని మందులు గనుకునికి ద్రవ్యాల విషయంలోకూడా భారత్ బంగ్లాదేశ్‌ల మధ్య ఒక ఒప్పందం రూపొందించే కృషి జరిగింది.

భారత్ ఇదివరకే తుంజారు చేసిన రు. 25 కోట్ల సహాయం మీరకు ఏయే అత్యవసర వస్తువులను సమకూర్చుట చేయాలని అన్న విషయంపై చర్చలు జరిగాయి అని డాక్టర్ మిత్రా అన్నారు.

ఇవి మామూలుగా బంగాదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాలలో సంపీడ కాకుండా పడివున్న న్యూస్‌ప్రింట్, నిలువెత్తైన చేపలు, తోళ్ళు, తేయాకు, సుగంధద్రవ్యాలు మొదలైనవి వాటిని ఏమి చేయాలన్న అంశం కూడా మంత్రివర్గంలో భారతీయ ప్రతినిధివర్గం చర్చించింది.

బంగ్లాదేశ్ నుంచి సరిహద్దులగుండా స్వేచ్ఛగా వ్యాపార సంపీడ జరిగేటందుకు కొన్ని సరుకులను ఢాకా ప్రభుత్వం కేటాయించింది.

వీటికి సంబంధించి కూడ చర్చలు జరిగాయి అని డాక్టర్ మిత్రా చెప్పారు.

బంగ్లాదేశ్‌కు భారత్ ఇతోధిక ఆహార సరుకుల సహాయం అందజేస్తున్న 40 వేల టన్నుల బియ్యపు సహాయం ఈవరకే సంపీడ ఉన్నవి అని కూడా డా. మిత్రా చెప్పారు.

"బంగ్లాదేశ్ వ్యవసాయాభివృద్ధి"

బల్గేరియా సహాయం కోరిన

ఢాకా, జనవరి 23: బంగ్లాదేశ్‌కు వ్యవసాయాభివృద్ధి నిమిత్తం ఎటువంటి సహాయం అవసరం కాగలదన్న విషయంపై బంగ్లాదేశ్ వ్యవసాయ మంత్రితో బల్గేరియా వాణిజ్య ప్రభుత్వ ప్రతినిధి శ్రీ పెట్రోవ్ చర్చించారు.

బల్గేరియా నుంచి తాము ఎరువులు క్రిమి సంహారక ఔషధాలు, గొట్టపు బావులు, సంపులు కోరుతున్నాము. అని బంగ్లాదేశ్ వ్యవసాయ మంత్రి చెప్పారు.

తమ ప్రభుత్వానికి యీ విషయం తెలియ జేస్తామని శ్రీ పెట్రోవ్ హామీ యిచ్చారు.

"ముక్తివాహిని" క్షత గాత్రులకు తూర్పు జర్మనీలో చికిత్స

ఢాకా, జనవరి 23: ముక్తివాహినికి చెందిన 26 మంది క్షతగాత్రులను ప్రత్యేక చికిత్సకై తూర్పు జర్మనీకి తీసుకుని వెళ్ళారు. వీరిని ప్రత్యేక ఇన్యాసిన్ - 18 విమానంలో పంపించారు. బంగ్లాదేశ్ ప్రజల పట్ల స్నేహభావానికి నిదర్శనంగా తూర్పు జర్మనీ ఈ సహాయం చేస్తున్నది.

తూర్పు జర్మనీవారు వీరికి చికిత్స చేసి పంపించుతారు.

రిపబ్లిక్ దినోత్సవాలకు బంగ్లా ప్రతినిధివర్గం

ఢాకా, జనవరి 23: బంగ్లాదేశ్ ఆర్థిక, ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ తాజుద్దీన్‌అహ్మద్ నాయకత్వాన పదిమంది సభ్యులుగల ప్రతినిధి వర్గం ఈ నెల 26వ తేదీన ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ దినోత్సవాలకు హాజరవుతుందని బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి అబ్దుస్‌సమద్‌అజాద్ నిన్న యిక్కడ పత్రికలవారితో చెప్పారు.

భారత ప్రధాని పంపిన ఆహ్వానంపై ఈ ప్రతినిధి వర్గం ఢిల్లీ వెడుతున్నది.

—:o:—

వివిధ రాష్ట్రాల్లో 1600 సీనాలకు జనసంఘ్ పోటీ

—వాజ్‌పాయ్ ప్రకటన

జైపూర్, జనవరి 23: రానున్న అసెంబ్లీ ఎన్నికలలో వివిధ రాష్ట్రాలలో 1600 స్థానాలకు జనసంఘం పోటీ చేయుగలదని పార్టీ అధ్యక్షుడు అతల్ బిహారీవాజ్‌పాయ్ నేడిక్కడ విలేకరులకు తెలిపారు.

పంజాబ్‌లో 60 స్థానాలు, జమ్ము, కాశ్మీర్, పశ్చిమ బెంగాల్‌లలో ఒక్కొక్క చోట 40 స్థానాలు, హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, ఢిల్లీలలో ఒక్కొక్క చోట 50 స్థానాలు, మధ్యప్రదేశ్‌లో 280 స్థానాలకు, బిహార్‌లో 300 స్థానాలకు, అస్సాంలో నాలుగు స్థానాలకు మణిపూర్‌లో రెండు స్థానాలు, త్రిపురలో రెండు స్థానాలకు, గుజరాత్‌లో 170 స్థానాలకు, మహారాష్ట్రలో 180 స్థానాలు, మైసూరులో 100 స్థానాలు, ఆంధ్రప్రదేశ్‌లో 100 స్థానాలు, రాజస్థాన్‌లో 150 స్థానాలకు జనసంఘం పోటీ చేస్తుందని ఆయన చెప్పారు.

పశ్చిమప్రదేశ్, ఢిల్లీలలో విస్తృతమైన సెమీఫైనల్‌లో అధికారంలోకి రాగలమని జనసంఘం ఆశిస్తున్నదని, మిగతా అన్ని రాష్ట్రాలకు సభలలోను తన బలాన్ని పెంచగలదని ఆశిస్తున్నదని ఆయన చెప్పారు.

అఖిలభారత స్థాయిలో జనసంఘం ఎలాంటి ఎన్నికల పొత్తులు చేసుకోదని వారి రాష్ట్ర స్థాయిలో స్థానికంగా పొత్తులు వుండవచ్చునని ఆయన అన్నారు.

65 ఏండ్లు పైబడిన వారిని అభ్యర్థులుగా పెట్టరాదు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం ఇవాళ సాయంత్రం గ్రీన్‌లాండ్స్ ప్రభుత్వ అతిథి భవనంలో సమావేశమై 65 ఏండ్లు పైబడిన శాసన సభ్యులను అభ్యర్థులుగా పెట్టరాదని తీర్మానం చేసినట్లు తెలుస్తోంది.

ఈ నిబంధన అమలులో మంత్రులకు కూడా మినహాయింపు వుండకూడదనే అభిప్రాయం వ్యక్తమయింది. అయితే ఈ నిబంధన విషయంలో ఏమైనా మినహాయింపులు అవసరమైతే అఖిలభారత కాంగ్రెస్ అనుమతిని పొందవలసి వుంటుంది.

ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ తాత్కాలిక సంఘ అధ్యక్షులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షత వహించారు. శ్రీ మనుభాయ్‌షా, శ్రీ రిక్షిత్ కూడా హాజరయ్యారు.

నియోజక వర్గాలకు అభ్యర్థులను సిఫారసు చేసే విషయంలో ఒక గంట సేపు స్థూలంగా చర్చ చేశాక సమావేశం వాయిదా పడింది.

తెలంగాణా జాబితాను ఎన్నికల సంఘం వారికి సాయంత్రం 7 గంటలవరకు అందజేయబడలేదని తెలుస్తోంది. తెలంగాణకు శుక్రవారం వరకు వినిపిస్తున్న జాబితాలో అఖిలభారత కాంగ్రెస్ సూత్రాలు సరిగా అమలు పరచలేదని, అందువల్ల అఖిలభారత కాంగ్రెస్ సంఘం శస్త్ర చికిత్స చేయవలసి వుంటుందని పర్యవేక్షకులు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది.

తెలంగాణా జాబితా తయారులో ఆంధ్ర ప్రాంతం నుంచి వున్న సభ్యులకు ప్రమేయం లేకపోయినా, ఆంధ్ర ప్రాంత సభ్యుల సిఫార్సులలో తెలంగాణప్రాంతం వారికి ప్రవేశం వున్నది. ఇది ప్రస్తుతం ఏర్పాటులో వున్న లోపమని ఆంధ్ర ప్రాంత సభ్యులు అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రానికి అంతటికి సంబంధించినవారు గనుక, ఉభయ ప్రాంతాల సమాచారం, వారికి తెలుసునని, ఇక్కడ ఆంధ్ర, తెలంగాణా భేదం చూడకూడదని వారి సన్నిహితులు చెబుతున్నారు.

65 ఏండ్లు పైబడ్డ తాసనసభ్యులు ఎందరు ఉన్నారనే అన్వేషణ ఇవాళ సాయంత్రం 7 గంటలకు గాంధీ భవనంలో ప్రారంభమైంది. ఇందులో శ్రీ అంకితం వెంకటభానోజీరావు, శ్రీ రాజావత్సవాయి కృష్ణంరాజు బహదూర్, ప్రస్తుత మంత్రులు శ్రీ పి. జనిరెడ్డి, శ్రీ కాసాని వెంకటరత్నం, శ్రీ మేరా రెడ్డి వెంకటరెడ్డి, ఉపముఖ్యమంత్రి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి, శ్రీ ఆరిగే రామస్వామి శ్రీ తోట రామస్వామి, రాజా పాలి సూర్యనారాయణరాజు ప్రభృతులు తమ పేరు చెబుతున్నారు.

వికారాబాద్ నియోజక వర్గంలో శ్రీ ఆరిగే రామస్వామికి అభ్యర్థిత్వం లభించలేదు.

1967 లో కాంగ్రెసు పక్ష అభ్యర్థులుగా నెగ్గిన వారి సంఖ్య 165. అందులో ప్రతిపక్ష కాంగ్రెసు కు పోయిన వారి సంఖ్య 14. మిగతా 151 లో మూడవ వంతు 50 స్థానాలలో ఉన్న సభ్యులకు అభ్యర్థిత్వం ఇవ్వరు.

తెలంగాణా జాబితా అఖిల భారత కాంగ్రెసు ఇచ్చిన సూత్రాలకు అనుగుణంగా రూపొందించక పోతే ఇతర రాష్ట్రాలలో లాగ ఆంధ్ర ప్రదేశ్‌కు కూడా అఖిలభారత కాంగ్రెసు సంఘం జాబితాలను పరిశీలించవలసి వస్తుంది. ఇట్టి విషయమింకనవ్వవసికి తెలుస్తోంది.

భారత నాయకులతో చర్చలకు సిద్ధం: పాక్ అధ్యక్షుడు భుట్టో పునరుద్ఘాటన

ఉపఖండంలో శాంతి సాధనకు మిత్ర దేశాల సహాయం అవసరం కాగలదని ప్రకటన

లర్కానా, జనవరి 23: ఉపఖండంలో సంక్షోభంపై న్యాయమైన రీతిలో, సమానాధికారపద్ధతిపై పరిష్కారం కుదుర్చుకొనే విషయమై భారత్ నాయకులను కలుసుకొని చర్చలు జరపడానికి తాను సిద్ధంగా వున్నానని పాకిస్తాన్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో, నిన్న ఇక్కడ పునరుద్ఘాటించారు.

శ్రీ భుట్టో ఇక్కడ దౌత్య ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, "ఇక్కడ కాని, ఢిల్లీలోకాని ఇక ఎంతమాత్రం బహిరంగ ప్రకటనలు చేయకూడని సమయం ఆసన్నమయింది. తర్వాత చర్యకు రూపొందించేందుకు మిత్రులైన మిమ్మల్ని మేము విని యోగించుకొనే సమయం ఆసన్నమయింది" అని అన్నారు.

ఉపఖండంలో న్యాయమైన, సక్రమమైన శాంతి సాధనకు తీవ్రమైన కృషి చేయడానికి తమదేశం కృత నిశ్చయంతోవున్నదని శ్రీ భుట్టో దౌత్య ప్రతినిధులకు హామీ యిచ్చారు. "మాకు కొంత వ్యవధి యివ్వమని మాత్రమే మేము కోరుతున్నాము" అని ఆయన చెప్పారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించే విషయంలో తొందరపడి ఎలాంటి నిర్ణయం తీసుకోనప్పట్టిని ప్రసంగ సమావేశానికి ఆయన విజ్ఞప్తి చేశారు. పాకిస్తాన్ సమైక్యత సాధించగలమనే తాను యింకా విశ్వసిస్తున్నామని ఆయన అన్నారు.

పాక్‌లో ప్రజాస్వామ్యం:

రాజకీయ నాయకుల వైఖరి

న్యూఢిల్లీ, జనవరి 23: మార్చిలో నాలుగు రాష్ట్ర అసెంబ్లీల సమావేశం ఏర్పాటుపై పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ భుట్టో లర్కానాలో చేసిన ప్రకటనపై పశ్చిమ పాకిస్తాన్‌లోని రాజకీయ నాయకులు అత్యంత జాగ్రత్తగా వ్యాఖ్యానించాలని.

ముస్లింలీగ్ అధ్యక్షుడు (భరుచాంపర్గ) భావీఅబ్బాల్ కయ్యూంఖాన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పునరుద్ధరణకు శ్రీ భుట్టో ప్రకటించిన చర్యలు ఎంతవరకు అమలు జరుగుతాయో తాను వేచిచూడగలనని అన్నట్లు పాకిస్తాన్ టెలిగ్రాఫ్ తెలిపింది.

నేషనల్ అవామీపార్టీ నాయకులు భాసిన్ అమ్జాద్ ఖాన్ మాట్లాడుతూ, ఈ ప్రతిపాదనపై వివరంగా వ్యాఖ్యానం చేయలేదు. కాని అభ్యుదయ దృక్పథం కలవారంతా ఈ తరుణంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు చర్యలు గైకొనబడగలవని ఆశిస్తారని అన్నారు.

జమాయిత్—ఇ—ఇస్లామి తాత్కాలిక అధ్యక్షుడు మౌలానా ఫతేమహమ్మద్ మాట్లాడుతూ అధికార పార్టీకూడా పాల్గొంటున్న పరిస్థితిలో సైనిక శాసనం వుండగా స్థానిక సంస్థలకు సక్రమంగా ఎన్నికలు జరుగగలవా? అన్న సందేహాన్ని వ్యక్తం చేశారు.

జమ్మాయిత్—ఉల్—ఉలెమా—ఇ— పార్లమెంటరీ నాయకుడు మౌలానా షాహ్మద్ నూరాని మాట్లాడుతూ జాతీయ అసెంబ్లీ శాసనరూపంలో రాష్ట్ర అసెంబ్లీలు వుండడం ప్రాంతీయ దోరణులకు దారితీయవచ్చునన్న సందేహం వ్యక్తం చేశారు.

—:o:—

మరికొన్ని రాష్ట్రాల్లో ప్రణాళిక సంస్థలు

న్యూఢిల్లీ, జనవరి 23: రాజస్థాన్, మధ్యప్రదేశ్, బిహార్ రాష్ట్రాలలో రాష్ట్ర ప్రణాళిక సంస్థలు త్వరలో ఏర్పాటుకాబోతున్నాయి. ప్రణాళిక సంఘం కోరికపై యీ సంస్థలను ఆయారాష్ట్రాలు ఏర్పాటు చేసుకుంటున్నాయి.

తమిళనాడు, ఒరిస్సాలలో ప్రణాళిక సంస్థలు యిదివరకే ఏర్పడి వున్నాయి. మహారాష్ట్రలో మంత్రివర్గ ఉపసంఘం ప్రణాళిక సంఘంగా వ్యవహరిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ గుజరాత్, ఎ గభూమిలలో అత్యున్నత స్థాయిలో ప్రణాళిక సలహా సంఘాలు ఏర్పాటు చేయబడి వున్నాయి.

బంగ్లాదేశ్‌లో సోషలిస్టు వ్యవస్థ ఏర్పాటుకు కృషి

ఢాకా, జనవరి 23: బంగ్లాదేశ్‌లో రాజకీయ స్వాతంత్ర్య ఫలితాలు సామాన్య ప్రజలకు అందజేయడానికి సామ్యవాద ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకై బంగ్లా ప్రభుత్వం త్వరలో ఒక పెద్ద కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నదని పరిశ్రమల మంత్రి సయ్యద్ నజ్రుల్‌ఇస్లామ్ నిన్న ఇక్కడ చెప్పారు.

సోషలిస్టు ఆర్థిక వ్యవస్థను నెలకొల్పడానికి దేశం అభివృద్ధి సాధించవలసిన రీతిలో చర్యలు లేకుండా స్వార్థపర వర్గాలు కుట్రపన్నవచ్చునని అయినా ప్రజలు సమైక్యంగా ఉంటే అన్ని కుట్రలను భగ్నం చేయగలమని మంత్రి పేర్కొన్నారు.

అన్ని దేశాలతో మైత్రి, భారత్ అభిమతం

—ప్రధాని ఇందిరాగాంధి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 23: పొగునవున్న దేశాలు, దూరాన నగలదేశాలు, చిన్నదేశాలు, పెద్ద దేశాలన్నింటితోను మైత్రి పూర్వకంగా జీవించాలన్నదే భారత్ వాంఛ అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించారు.

సోషలిస్టు ఇండియా రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో శ్రీమతి గాంధి ఒక ఇంటర్వ్యూ ఇస్తూ, ఆర్థిక అభివృద్ధి, సామాన్య ప్రజల జీవన ప్రమాణాల పెంపుదల మన ప్రాంతపు దేశాల ప్రధాన సమస్య అని మైత్రి, సహకారంతో ఈ సమస్యను బాగా ఎదుర్కొనగలమని అన్నారు. మనం ఆర్థికంగా పటిష్టమై, వనరులు, అభిప్రాయాలు, సామర్థ్యాలను స్వేచ్ఛగా మార్చుకుంటాం అని ఆమె చెప్పారు.

సహజీవన సూత్రాన్ని మేము పెంపొందించాము. భిన్న వ్యవస్థలు గల ప్రభుత్వాలు మిత్రులుగా వుండగలరని, వుండాలన్నది దీని అర్థమని ఆమె అన్నారు.

బంగ్లాదేశ్ అవతరణ ఆసియా చరిత్రలో ప్రధానమైన సంఘటన అని శ్రీమతి గాంధి అన్నారు. స్వాతంత్ర్యం, సమానత్వం, మత సహన సూత్రాల సాధనకు అక్కడి ప్రజలు పోరాడి బాధలు చెంది, త్యాగాలు చేసిన ఫలితంగా ఆవిర్భవించినది బంగ్లాదేశ్ అని ఆమె అన్నారు.

ఈ కొత్త రిపబ్లిక్ లక్ష్యాలు మా లక్ష్యాలను పోలివేసిన్నే విషయం తమకు సంతోషం కలిగించిందని, షేక్ ముజిబుర్ రహమాన్ చెప్పినట్లు ఉభయదేశాల ఆదర్శాలలో సారూప్యత రెంటి మధ్య సన్నిహితమైన మైత్రిని కల్పించినదని, బంగ్లాదేశ్ ఆవిర్భావంతో నిబంధ విధానం నేడు మరింత బలపడిందని ఆమె అన్నారు.

—:o:—

కుటుంబ నియంత్రణ కేంద్రాల అభివృద్ధి

హైదరాబాదు సభలో డాక్టర్ పాటక్ వివరణ

హైదరాబాద్, జనవరి 23: కుటుంబ నియంత్రణ కేంద్రాలను పటిష్ఠం, పరిశోధన కేంద్రాలుగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉన్నదని కేంద్ర కుటుంబ నియంత్రణశాఖ కమిషనర్ డాక్టర్ కుమారి ఎల్. వి. పాటక్ నిన్న యిక్కడ చెప్పారు.

కుటుంబ నియంత్రణకు సంబంధించిన దక్షిణ మండలం మూడవ రోజు ముగింపు సమావేశంలో డాక్టర్ పాటక్ మాట్లాడుతూ కుటుంబ నియంత్రణను ప్రజల కార్యక్రమంగా అభివర్ణించారు.

ఈ సమావేశంలో దక్షిణ మండలంలోని ప్రాంతీయ కుటుంబ నియంత్రణ శిక్షణ కేంద్రాల, కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

క గారిధ్రగాంలోని గ్రామీణ ఆరోగ్య కుటుంబ నియంత్రణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ కె. వి. విషారోటి యీ సమావేశానికి చేసిన వివిధ సిఫార్సులను తెలిపారు.

మల్టాన్ బజారునుంచి బ్యాంకువీధి, ఆలిడ్స్, పతే హైదాస్, పబ్లిక్ గార్డెన్స్, లక్డీకాపూల్, కైరతాబాద్, సోమాజీ గూడా, పంజాగుట్ట వీధులగా పూరేగింపు మూడు గంటలలో జేగంపేట చేరింది. రోడ్డుకు ఇరువైపులా జనసందోహం చేరి తమ ప్రియతమ నాయకునికి శ్రద్ధాంజలి ఘటించారు. పలు చోట్ల భవుతికకాయంపై పుష్పములు ఉంచారు.

పలువురు మంత్రులు శాసన సభ్యులు, వివిధ పార్టీల నాయకులు ఏడుపైళ్ల పూరేగింపులో పాదచారులై వెళ్ళారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, పర్యాటక దిగంబర్ రావ్‌బిందూ, అక్బర్ అలీఖాన్, కొండాలక్ష్మణ్, ప్రభాకర్‌జి, వి. బి. రాజు మంత్రులు ఎం. మాణిక్‌రావు, జె. చొక్కారావు, సి హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు ఎ. వాసుదేవరావు, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ శ్రీయుతులు వావిలాల గోపాల కృష్ణయ్య ఎస్. వెంకట్రామారెడ్డి, నగర కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ బి. వి. రామదేవ్, బొమ్మకంటి సత్యనారాయణరావు, జె. బి. మత్యాలరావు, ఉమ్మెత్తాల కేశవరావు కమాలుద్దీన్ అహ్మద్ ప్రభృతులు స్వామీజీ అంత్యక్రియలకు హాజరయ్యారు.

పూరేగింపు మందు సాయుధ పోలీసు దళం పాల్గొన్నది. సాంప్రదాయ విధానంగా ఉన్న పర్వతంపై ఆయన భవుతిక దేహాన్ని సమాధి చేశారు. పోలీసు దళం స్వామిజీ ఎడ్డు గౌరవ పురస్సరంగా మూడు పర్యాయాలు ఆకాశంలోకి తుపాకులు పేల్చారు.

భగవద్గీత, బైబిల్, ఖురాన్ పఠనం జరిగాయి.

కొలంబియాలో ఒకే రోజున 2 విమాన ప్రమాదాలు

బొగోటా, జనవరి 23: కొలంబియాలో నిన్న జరిగిన రెండు విమాన ప్రమాదాలలో మొత్తము 55 మంది చనిపోయారని భావిస్తున్నారు. కొలంబియా విమాన చరిత్రలో ఇది అత్యంత ఘోరమైన ప్రమాదమని భావిస్తున్నారు.

ఇప్పట విమానాశ్రయమునుండి బయలుదేరిన 2 నిముషాలలోనే విమానం పేలిపోయింది. దీనిలోని 15 మంది ప్రయాణికులు, అయిదుగురు సిబ్బంది చనిపోయినారు.

రెండో విమానం డగ్లస్ డి. సి—3 డకోటా నిన్న ఈశాన్య కొలంబియాలో కొండల మధ్యలో కూలిపోయింది. దీనిలోని 31 మంది ప్రయాణికులు చనిపోయారు.

నేతాజీ బోసు 75వ జన్మదినం

కటక్, జనవరి 23: నేతాజీ సుభాష్ చంద్రబోస్ 75వ జన్మదినోత్సవం నేడిక్కడ జరిపారు. ఒరిస్సాలోని వివిధ ప్రాంతాలలోకూడా జరిపారు. పురవీధుల వెంట ప్రభాతఫేరీ కార్యక్రమం నిర్వహించారు. నేతాజీబోసు జిందాబాద్ అన్న నినాదాలు చేశారు.

ఒకప్పుడు నేతాజీబోసు కుటుంబానికి చెందిన రెండు అంతస్తుల భవనం మెయిన్ గేటును బాగా అలంకరించారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు అభ్యర్థులు

నియోజకవర్గాల వివరణ

విజయవాడ, జనవరి 23: ఈ దిగువ పేర్కొన్న నియోజక వర్గాలలో పార్టీ అభ్యర్థులను మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది.

ఖమ్మం: బి. వెంకటనారాయణ, పాలేరు: బజా హనుమంతు, భద్రాచలం: ఎర్రయ్య రెడ్డి, యెల్లెందు: ఏలూరి లక్ష్మీనారాయణ నల్గొండ: కోయ అనంతరెడ్డి, నకిరేకల్లు: ఎస్. రాఘవరెడ్డి (ప్రస్తుత సభ్యుడు), సూర్యాపేట: ఎల్లయ్య, తంగుటూరి: మల్లు వెంకటనరసింహారెడ్డి, మిర్యాలగూడెం: ఎం. సీతారామయ్య, ఇబ్రహీంపట్నం: కె. కృష్ణమూర్తి.

త్రిపురలో మార్చి 11 న ఎన్నికలు

న్యూఢిల్లీ, జనవరి 23: గతవారం రాష్ట్రపతిత్వ లభించిన త్రిపురలో మార్చి 11వ తేదీన కొత్త శాసన సభకు ఎన్నికలు జరుగుతాయని ఎన్నికల ప్రధాన అధికారి శ్రీ ఎస్. పి. సేన్‌వర్మ నేడు ప్రకటించారు.

గుజరాత్ పి. సి. సి. అడ్‌హాక్ సంఘ అధ్యక్షుని అభ్యర్థిత్వం

న్యూఢిల్లీ, జనవరి 23: గుజరాత్ రాష్ట్ర శాసనసభకు జరుగనున్న ఎన్నికలలో ఉనా నియోజక వర్గం నుండి గుజరాత్ పి. సి. సి. అడ్‌హాక్ సంఘం అధ్యక్షులు శ్రీ రతుభాయ్ అదాని పోటీ చేస్తారు.

కేంద్ర ఎన్నికల సంఘం నేటి ఉదయం ఈ నిర్ణయాన్ని తీసుకున్నది.

రాజలాంఛనాలతో స్వామి రామానందతీర్థ అంత్యక్రియలు

సేవానికేతన్ ఆవరణలో సమాధి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23: ప్రముఖ కాంగ్రెసు నాయకులు స్వామి రామానందతీర్థ భవుతిక దేహాన్ని నేటి మధ్యాహ్నం ఇక్కడ జేగంపేటలో సేవా నికేతన్ ఆవరణలో ప్రభుత్వ లాంఛనాలతో సమాధి చేశారు. అపరాహ్నంగా పాదరయిన జన సందోహంస్వామీజికి తమ వినాళ అర్పించారు.

నేటి ఉదయం 10—30 గంటలకు సుల

లాటరీలు

లాటరీ బహుమతులు రు. 35,00,000
రాజస్థాన్ 5 22 లక్షలు 10సీరీస్ రు.11.30,
కేరళ 10 లక్షలు 7 సీరీస్ రు. 8.30,
పాండిచేరి 3 లక్షలు 4 సీరీస్ రు. 5.30.
అన్ని రాష్ట్రముల లాటరీ టిక్కెట్లు లభించగలవు.
1 టిక్కెట్టు రు.1—30 (పోస్టేతో)
ఏం. ఓ., జి. పి. ఓ., డి./డి. పంపండి.
Pramila Agency,No. 4, Kuppu Muthu Mudali St. Madras-5.

తప్పిపోయినవాడు

నా కుమారుడు ఏ. సుంకన్న సుమారు రెండు నెలలుగా కనబడుటలేదు. వాయి వయసు 13 సం.లు. ఎత్తు సుమారు 4½ అడు. రంగు నలుపుతో కూడిన ఎరుపు. మాట్లాడువుడు కొద్దిగా వత్తి. ఈ బాలుని వెతికి తెచ్చినవారికి ప్రయాణపు ఖర్చులు ఇచ్చి తగురీతిగా సత్కరింపబడును. ఈ క్రింది చిరునామాకు స్వయంగా పిల్లవాడిని పిలుచుకొనివచ్చినను లేక తెలిసినవెంటనే సత్కరింపబడుదురు. నాగన్న, వాచ్‌మెన్ ఆంధ్ర కో ఆపరేటివ్ పీలింగ్ మిల్. గుంతకల్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)
శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు, స్పెషల్ సర్కిల్
శ్రీశైలము డాము ఈస్టుపోస్టు, కర్నూలుజిల్లా, ఆంధ్రప్రదేశ్.

టెండరు నోటీసు నెం. 1/71-72

ఈ దిగువ సదహరించిన పనికిగాను సీలువేసిన టెండర్లు, L.S (లంప్‌సమ్) ఫారములో శ్రీశైలము ప్రాజెక్టు స్పెషల్ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరువారి శ్రీశైలము ప్రాజెక్టు కాలనీలో వారి కార్యాలయమునందు 15—2—1972 తేదీ సాయంత్రము 4 గంటల వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రజా పనుల శాఖవారి క్లాసు I (సివిల్) రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి తీసుకొనబడును. టెండర్లు అదే రోజు సాయంత్రము 4—30 గంటలకు స్పెషల్ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరువారిచే టెండరర్లు లేక వారి ఆర్డరు పొందిన ప్రతినిధుల సమక్షములో తెరువబడును.

పని పేరు	ధరావత్తు	టెండరుఫారం	కాంట్రాక్టు	కాంట్రాక్టు	కాంట్రాక్టు	కాలపరిమితి	ఫారం
			ఖరీదుసేల్స్ టాక్స్‌తోసహా				
శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టువద్ద పవర్ టనలుకు సర్జిషాఫ్టు నిర్మాణం	రూ.250000	రూ. 103	24నెలలు	లంప్‌సమ్			

టెండరు ఫారములకు దరఖాస్తులు 4—2—1972 తేదీ లోపల స్పెషల్ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు వారికి, (శ్రీశైలము డామ్ ఈస్టు పోస్టు, కర్నూలు జిల్లా) పంపుకొనవలెను. టెండరు ఫారముల ఖరీదు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డామ్ డివిజన్ నెం. 2, శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు, శ్రీశైలము డాము ఈస్టు పోస్టు, కర్నూలుజిల్లావారి ఆఫీసునందు రొక్కరూపమున కాని— శ్రీశైలం ప్రాజెక్టు టవున్‌షిప్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిమీద— పే అండ్ అకౌంట్స్ ఆఫీసరు శ్రీశైలం ప్రాజెక్టువారి పేర్న డిమాండు డ్రాఫ్టుగాని చెల్లించి సదరు రొక్క రసీదు లేక డిమాండ్ డ్రాఫ్టును దరఖాస్తులతో పంపుకొనవలెను.

టెండరు ఫారములను స్పెషల్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరువారి ఆఫీసునందు ఆఫీసు పనిచేయు కాలములో 7—2—1972 తేదీనుండి 11—2—72 తేదీ వరకు ఇవ్వబడును.

టెండరు ఫారములు పోస్టు ద్వారా పంపబడవు. టెండరు ఫారములు ఖరీదు ఎట్టి పరిస్థితులలోనూ వాపసు చేయబడదు.

సూచన :— చీఫ్ ఇంజనీర్ ప్రాజెక్టు శ్రీశైలం ప్రాజెక్టు హైదరాబాద్ వారి దగ్గర రూ. 50,000 లు నిలకడ ధరావత్తు కట్టి తగు బిండు ఫారము పూర్తి చేసిన కాంట్రాక్టర్లు పై నుదహరించిన ధరావత్తులో 2/5 వంతు మాత్రము చెల్లించుటకు అనుమతి ఇవ్వబడినైనది.

(సం) ఆర్. సి. రావు
సూపరింటెండింగు ఇంజనీర్.

ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

(భారత ప్రభుత్వ సంస్థ)
రామగుండం ఫెర్టిలైజరు ప్రాజెక్టు
గోదావరిఖని పోస్టు, రామగుండం ఆర్ ఎస్ (ద.మ.రైల్వే) కరీంనగర్ జిల్లా
Tel. Address 'FERTRAM'
RMG/Elec/03/72 Dt. 17—1—72

టెండరు నోటీసు

1.01 రామగుండం ఫెర్టిలైజరు ప్రాజెక్టుకు గోదావరి ఖనివద్ద "పవర్ సబ్‌స్టేషను నిర్మాణము"నకు సీల్డు బంబోలు టెండర్లును ఫెర్టిలైజర్‌కార్పొరేషన్‌ఆఫ్‌ఇండియా లిమిటెడ్, రామగుండం డివిజన్ తరఫున తగిన తరగతులకు చెందిన గుర్తింపబడిన జాబితాలలోగల సి. పి. డబ్ల్యు. డి., రాష్ట్ర పి. డబ్ల్యు. డి., ఎం. ఇ. ఎస్, రైల్వేస్ మరియు భారత ప్రభుత్వ సంస్థలకు చెందిన కాంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నవి. పని పేరును టెండరు కవరు మీద వ్రాయవలెను.

1.02 ఫ్యాక్టరీసైటు గోదావరి ఖని (రామగుండం రైల్వే స్టేషను సమీపము) కరీంనగర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద యున్నది.

1.03 పనివివరము:— 500కె. వి. ఏ ఒకటి, 300 కె. వి. ఏ. ఒకటి 100 కె.వి.ఏ ఒకటి, 11/0.4 కె. వి. ట్రాన్స్‌ఫార్మర్ సబ్ స్టేషన్లు మరియు అందుకు సంబంధించిన ఎల్. టి. స్విచ్‌బోర్డులు ఎర్తింగ్, కమిషనింగ్‌పనులు మరియు సుమారు 4.5 కి.మీలు 11 కె.వి. మరియు 1 కి మీ, ఎల్.టి. ఓవర్‌హెడ్ లైన్లు వేయుట.

1.04 పనిపూర్తి చేయవలసిన కాలము : పని ప్రారంభించుటకు పుత్యర్థ్యు యిచ్చిన తేది నుండి రెండునెలలు.

1.05 ధరావత్తు సొమ్ము : రు. 800— 00 (పనివిలువందల రూపాయలు మాత్రం) లను (ఎ) జాతీయము చేసిన షెడ్యూలు బ్యాంకునుండి బ్యాంకు గ్యారంటీ రూపములోను లేక (బి) జాతీయముచేసిన/షెడ్యూలు బ్యాంకు నుండి డిపాజిట్టు ఆఫ్ కార్ రసీదునుగాని (సి) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ మీద ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, రామగుండం డివిజన్ పేర్న డిమాండు డ్రాఫ్టు ద్వారా గాని చెల్లించవలెను.

1.06 టెండరర్లను అడిషనల్ కన్‌స్ట్రక్షన్ సూపరింటెండెంట్, ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలిమిటెడ్, రామగుండం డివిజన్, గోదావరి ఖని (పోస్టు) కరీంనగర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్‌వారి ఆఫీసులో రు: 5— 00 లోకముగా ఒక్కొక్క సెట్టుకు చెల్లించి (తిరిగి లభ్యపడదు) నిర్ణీత టెండరు ఫారములు పొందవలెను. నిర్ణీత ఫారములోనే టెండర్లు దాఖలు చేయవలెను. టెండరు డాకుమెంట్లు 24 జనవరి 72 నుంచి 5 ఫిబ్రవరి 72 వరకు అన్ని పని రోజులలోనూ ఉ 10 గం నుండి సా: 3 గంటల వరకు తీసుకొనవచ్చును. టెండరు ఫారములు పోస్టులో పంపబడవు. ఇవి మరియొకరికి చెల్లవు.

1.07 టెండర్లను ఈ క్రింది సంతకపు దారుని ఆఫీసులో 9—2—1972 న, 3 గంటలవరకు స్వీకరించబడి అదేరోజు మ: 3— 30గంటలకు ఈ క్రింది సంతకపుదారునిచేగాని లేక వారి అనుమతి పొందిన ప్రతినిధిచేగాని హాజరైన టెండరర్లు ఎదుట తెరువబడును.

1.08 ఆసక్తిగల టెండరర్లు తాము,ఇదేరకమైన పనులు లోగడ చేసివున్నట్లయితేలందుకు సంబంధించిన వ్రాతపూర్వకమైన దాఖలాలను, మరియు ఆర్థిక స్థోమత తెలిపే పత్రములను దాఖలు చేయవలెను.

1.09 ఏ కారణము చెప్పకుండా ఏ టెండరునైనను లేక అన్నింటిని నిరాకరించేహక్కు ఈ క్రింది సంతకపు దారునికి కలదు. తక్కువ మొత్తమునకు వచ్చిన టెండరునుకూడా తప్పక ఆమోదించవలెననేది నియమమునకు వీరు బాధ్యులుకారు.

(సం) అడిషనల్ కన్‌స్ట్రక్షన్ సూపరింటెండెంట్.

ప్రకటన

మా క్లయింటుమన్నూ పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం తాలూకా అచంట వేమవరం శివారు పడమటి పాలెంబురిచెర్ల గ్రామ కాపురస్తులైనున్న కోమారి అచ్యుతరామరాజుగారి భార్యయున్న అయిన శ్రీమతి సుందరమ్మగారు మాకు యిచ్చిన సంజాయిషీ పై యీవిన్నం దికి తెలియుజేయునదేమనగా

మా క్లయింటు భర్తగారు కొంతకాలం నుండి దుర్వ్యసనములకు లోనై మనము పెడై పరారీఅయినారు. వారిజాడ ఆచూకీ తెలియడం లేదు. ఇది ఆసరాగా తీసుకుని మా క్లయింటు భర్త విరోధులు వారిమద్దతుదార్లు కొంతమంది అలోచిగా తమ పేరను యింకా యితరుల పేరను మా క్లయింటు భర్తగారుయొక్క సంతకములు పోర్జరీ చేసి కొన్ని కాగితములు, దస్తావేజులపై క్రియు అగ్రిమెంట్లు, క్రియుదస్తావేజు ప్రోనోట్లు మొదలైనవి సృష్టించుకొనుచున్నట్లు మా క్లయింటుకు తెలియ వచ్చినది. సదరు విధముగా లోకులు జరిగించే అక్రమమైన పోర్జరి చేయబడిన ప్రోనోట్లుగాని, అగ్రిమెంట్లుగాని క్రియు దస్తావేజులుగాని ఎంతమాత్రము చెల్లనేరవనియు మా క్లయింటుగాని, మా క్లయింటు భర్తగారియొక్క ఆస్తులనుగాని బైండ్ చేయు జాలవనియు యిందు మూలంగా యావన్మందికి తెలియజేయుదమైనది. ఆటువంటి పై అక్రమ చర్యలు జరిపినా, జరుపుటకు పూనుకున్న వారి అందరిపైన మా క్లయింటు తగు సివిల్ క్రిమినల్ చర్యలు జరుపుగలదని గ్రహించవలెను.

(సం) దంతులూరి జగపతిరాజుగారు,అడ్వకేటు, నరసాపురం, పశ్చిమగోదావరిజిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

శ్రీశైలం హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు, మెకానికల్ సర్కిల్
టెండరు నోటీసు No. T. P./71-72
దాఖలుకు ఆఖరు తేది 25-2-1972
మ॥ 3 గంటలవరకు

నెల్లూరు థర్మల్ స్టేషన్‌నుండి (శ్రీశైలం ప్రాజెక్టు, సెంట్రల్ స్టోర్సునకు "స్టీల్ ఎక్స్" రవాణా చేయుటకై మూపరింటెండింగు ఇంజనీరు, మెకానికల్ సర్కిల్, (శ్రీశైలం ప్రాజెక్టు) శ్రీశైలం డాం ఈస్ట్ పోస్ట్, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే 25—2—1972 సా. 3 గంటలవరకు సీల్డు టెండర్లు అందుకొనబడి, అదే దినము సా. 4 గంటలకు తెలుపబడును. టెండరు షెడ్యూళ్ళు మరియు యితర డాకుమెంట్లు కావలసిన వారు యీ ఆఫీసునుండి ఆఫీసు పని వేళలో తేది 5—2—72 మొదలు 22—2—1972 సా. 5 గంటల వరకు సెట్టు ఒకటికి రు. 10—30 (పది రూపాయలు మరియు ముప్పది పైసలు మాత్రము) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మీద పే & అకౌంట్సు ఆఫీసరు, (శ్రీశైలం ప్రాజెక్టు వారికి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, (శ్రీశైలం ప్రాజెక్టు, టవున్‌షిప్ నందు చెల్లించబడునట్లు తీసికొని దాఖలు పర్చి పొందవచ్చు. టెండరు షెడ్యూళ్లు నమ్మయి చేయబడకపోయినా లేక అడ్మినిస్ట్రేటివ్ కారణముల వలన యీ టెండరు పిలుపు రద్దు చేయబడినా అప్పు, యితర విధములలో టెండరు షెడ్యూళ్ల యొక్క ఖరీదు తిరుగు జమ యివ్వబడదు.

బి. కోటయ్య,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి., మెకానికల్ సర్కిల్, (శ్రీశైలం ప్రాజెక్టు, కర్నూలు జిల్లా. (పి.పి.)

సి. పి. డబ్ల్యు. డి., హైదరాబాద్

ఈ క్రింద వివరించిన పనుల్లో చేయుటకై ఇండియా ప్రెసిడెంటు తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (ఎలెక్ట్రికల్) సెంట్రల్ ఎలెక్ట్రికల్ డివిజన్, పి.పి.డబ్ల్యు.డి. 5—9—186 చాపెల్ రోడ్, గన్ ఫౌండ్రీ, హైదరాబాద్—1 వారిచే తేది 29—1—72 వరకు డూప్లికేటులో కొటేషనులు కోరబడుచున్నవి.

"స్ట్రాండెడ్ అల్యూమినియం కండక్టరు పి.వి.సి. ఇన్‌సులేటెడ్ కోర్ లెయిడ్‌ఆఫ్ ఫీల్డ్, మరియు ఇన్నర్ షీత్ విత్ థర్మోప్లాస్టిక్ మెటీరియల్ ఆర్మర్డ్ విత్ గాల్వనైజ్డ్ స్టీల్ వైర్ మరియు పివిసి షీత్డ్ కేబుల్ కర్‌ఫర్మింగు టు ఐ ఎస్: 1554 (పార్టు 1/64 యిటీపరి నవరణలతో 3½ కోర్ × 95చ. మి.మి.— 1100 వోల్ట్స్—500 మీటర్లు" ఇందుకు సంబంధించిన యితర వివరములు కావలసినవారు వారి ఆఫీసునుండి గాని లేక 19—1—72 గల ఇండియన్ ట్రేడ్ జర్నల్‌గాని చూడవలెను.

davp 635(1476)/7

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ

నోటిఫికేషన్

ఈ యూనివర్శిటీ వారిచే జరుపబడు వివిధ రకములైన పరీక్షలకు పాఠ్య పుస్తకములుగా లేక రెఫరెన్సు పుస్తకములుగా తమ ప్రచురణలు ఆలోచింపబడగోరు గ్రంథకర్తలు మరియు ప్రచురణకర్తలు, సదరు గ్రంథములను తేది 30 ఏప్రిల్ 1972 నాటికి మించకుండా "రిజిస్ట్రారు, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ, తిరుపతి" వారికి చేరునట్లు పంపగోరడమైనది. ఈ విషయములో గుర్తింపవలసిన నిబంధనలకు సంబంధించిన కాపీలు స్వంత అడ్రసు మరియు తగినంత స్టాంపులు గల కవరుతో పాటు రిజిస్ట్రారు వారికి దరఖాస్తు చేసినయెడల, అట్టివారికి పంపబడును.

ఎం. శే. రామకృష్ణన్,
రిజిస్ట్రారు.
యూనివర్శిటీఆఫీసు, తిరుపతి.
తేది 18—1—72.

సి. పి. డబ్ల్యు. డి., మదాసు.

మద్రాసు, ఆవడి యందలి సి.ఆర్.పి. ఆవరణమునందు II వ క్వార్టరు నివాస గృహములు నిర్మించుటకు తేది 31—1—72 వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మద్రాసు సెంట్రల్ డివిజన్ నెం. II పి.పి.డబ్ల్యు.డి. మద్రాసు వారిచే సీల్డు టెండర్లు దాఖలు చేయ గోరబడుచున్నవి.

(1) గ్రూపు—ఎ: 264—క్వార్టరు II నివాస గృహములు.

(2) గ్రూపు—బి: 264—క్వార్టరు II నివాస గృహములు.

(3) గ్రూపు—సి: 264—క్వార్టరు II నివాస గృహములు.

ఎస్టిమేటు ఖరీదు గ్రూపు ఒకటికి రు. 31,69,892. టెండరు డాకుమెంట్లు తేది 28—1—72వరకు విక్రయింపబడుచు, ఇదివరకే ప్రకటింపబడినట్లు యితర షరతు లన్నియు మార్పులు లేక యథాప్రకారము గానే వుండగలవు.

davp 635(1478)/71

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ, రహదార్లు, భవనములు శాఖ

ఎల్ టెండరు నోటీసు నెం: 32-D1

ఈ దిగువ పేర్కొనబడిన పనికి లంప్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు, రహదార్లు, భవనములుశాఖ, కాకినాడ సర్కిలు, కాకినాడ, వారిచే పిలువ బడిన టెండర్లు, నమోదు చేయబడిన పని తెదురుగా సదహరించిన తరగతులకు చెందిన కాంట్రాక్టర్లు నుండి మరియు పేరు పొందిన కాంట్రాక్టు కంపెనీల వారిచేత నుండి ది. 24—2—72 సాయంత్రము 3—00 గంటల వరకు తీసుకొనబడును. అదే రోజున 3—30 గంటలకు టెండర్లు తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	ధరావత్తు సొమ్ము	ఎస్టిమేటు సొమ్ము	టెండరు నెంబరు	కాంట్రాక్టు పని పూర్తి కాలము	కాంట్రాక్టు పనికి అర్హత గల తరగతి
1.	సామర్లకోట, పత్రిపాడు రోడ్డు కి. మీ. 0.00నుండి4.00వరకు కుషిమెంటు కాంక్రీటు చేయుటకు	రూ. 22,000	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) రాజమండ్రి డివిజను	రూ. 103	18 నెలలు	మొదటి మరియు రెండవ తరగతులు
2.	సామర్లకోట, పత్రిపాడు రోడ్డు కి. మీ. 4.00 నుండి 8.00 వరకు సిమెంటు కాంక్రీటు చేయుటకు	22,000 —డిటో—	—డిటో—	108 —డిటో—	—డిటో—	

టెండరు పత్రముల కొరకు దరఖాస్తులను శ్రీ సూపరింటెండింగ్ ఇంజనీరు, రహదార్లు, భవనములు శాఖ, కాకినాడ సర్కిలు, కాకినాడ వారికి పంపుకు వాటితోపాటు చలాను నిర్దేశింపబడిన మొత్తమునకు "పి.డబ్ల్యు.డి. III అడర్ రిమిటెన్సు" శీర్షికతో పైన పేర్కొనబడిన ఆయా మొత్తములకు ఆయా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారికి జమచేసి, వీనిలో నమోదు చేయబడిన దృవపత్రముల నకలు పంపుచు ది. 11—2—72 సాయంత్రము 5 గంటల లోపున చేరునట్లు పంపవలెను.

టెండరు పత్రములు ది. 14—2—72 నుండి 19—2—72 వరకు శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు, పి.డబ్ల్యు.డి, రహదార్లు, భవనములుశాఖ, కాకినాడ సర్కిలు, కాకినాడ వారునుండి పొందవచ్చును. శ్రీ సూపరింటెండింగు ఇంజనీరువారు ఏ కారణము నైనను తగిన విధముగా నిరూపించ నవసరము లేకయే తమ ఇష్టమునుబట్టి ఏ టెండరునైనను తిరస్కరించుటకు అధికారము పొందియున్నారు. ఎట్టి పరిస్థితులలోను టెండరు పత్రముల కొరకు జమ చేసిన సొమ్ము వాపసు చేయబడదు. టెండరు పత్రములు పోస్టులో పంపబడవు.

(సం) సయ్యద్ బాద్షా మొహిద్దీన్,
సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.,
(ఆర్ అండ్ బి) కాకినాడ సర్కిలు, కాకినాడ.

ప్రకటన

మా కొట్టు తాలూకు ట్రావెలింగ్ రసీదు పుస్తకము గుంటూరులో 13—1—72 పోయినది. నెం. 2519 రసీదు లగాయత నెం. 2600 వరకు డబ్బు చెల్లించి రసీదులు పొందరాదని ఇందువూలాపూగా తెలియజేయడమైనది. ఇట్లు: పోకూరి (బ్రదర్సు) షెపు నెం. 66, వస్త్రలత, విజయవాడ—1.

హోమియోపతి

హెమామియోపతిక్ డాక్టరుగా రిజిస్టేషన్ పొందుటకై ఇంగ్లిషు లేక హిందీలో వ్రాయండి
Board of Homeopathic Practitioners Punjab,Fazilka(Punjab)

నటీనటులు సాంకేతికులు కావలెను

పౌరాణిక నాటకాలలో అనుభవం గల నటీనటులు, రావణ, నారద, వేదవతి పాత్రలకు, పరికరాలుగల హార్మోనిస్టు, తబలిస్టు, పిటీలిస్టు, డ్రాన్సర్లు కావలెను. ఖర్చులు భరించి 200 రు. నుండి 500. రు. వరకూ జీతం ఇవ్వబడును. తక్షణం వివరాలతో రాయాలి. జి. కె. రెడ్డి, కృష్ణదాసు రోడ్డు. మద్రాసు—12.

డాక్టరులు కావలెను

డ్రామెటిక్ పంచ్ఱకు లక్షకు దళంగా నమోదయిన తమిళ తెలుగు మాట్లాడగల 15 గురు దైర్యశాలురులయిన, డాక్టర్స్ గలవారు కావలెను. ఖర్చులు భరించి తగిన జీతం ఉండును. 29—1—72 ఇంటర్వ్యూకు హాజరయిన వారిలో సెలక్ట్ అయినవారిని కొనబడును. జి. కె. రెడ్డి, హైదర్‌గార్డెన్ 3వ వీధి, క్రిష్ణదాసు రోడ్డు. మద్రాసు—12.

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంటు & ట్రెయినింగ్

(మినిస్ట్రీ ఆఫ్ లేబర్ అండ్ రిహాబిలిటేషన్)

సెంట్రల్ ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజి

ప్రకటన నెం. 1/72. ఈ క్రింది వివరించిన ఉద్యోగములకు నిర్ణీత ప్రొఫార్మాలో తేది —2—1972 వరకు దరఖాస్తులు పంపగోరడమైనది. సదరు ప్రొఫార్మాను దరఖాస్తుదారు రిజిస్టరు చేసికొన్న వారి సమీపమందలి ఎంప్లాయిమెంటు ఎక్సుచేంజినుండి పొందవచ్చును / కాపీ చేసికొనవచ్చును. ఎంప్లాయిమెంటు ఎక్సుచేంజి ద్వారా పంపని దరఖాస్తులు అంగీకరింపబడవు. ప్రభుత్వ ఉద్యోగమునందున్న దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను సరియైన మార్గము ద్వారాను మరియు సెంట్రల్ ఎంప్లాయిమెంటు ఎక్సుచేంజి, 2ఎ/3, కుందన్ మాన్షన్, ఆసఫ్ అలీ రోడ్, న్యూఢిల్లీ వారి ద్వారాను పంపవలెను. ఈ విషయములో ఆధ్వాన్ను కాపీలుగాని, లేక యెటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు గాని స్వీకరింపబడవు. సెంట్రల్ గవర్నమెంటు ఎస్టాబ్లిష్‌మెంట్ల ఉద్యోగములకు ఇంటర్వ్యూలకు పిలువబడు షెడ్యూల్డు కులములు / తెగల అభ్యర్థులకు నిబంధనల ప్రకారము ప్రయాణ ఖర్చులు లభ్యపడును. ఈ అభ్యర్థుల విషయములో పొందు వయోపరిమితి అయిదు యేండ్ల వరకు సడలింపబడును. మరియు మాజీ సర్వీస్‌మెన్ వర్గాలవారి విషయములో నిబంధనలందు విధింపబడినట్లు వయోపరిమితి సడలింపబడును. ఒక్కొక్క ఉద్యోగమునకు విడి విడిగా దరఖాస్తులు దాఖలు చేయవలెను.

1. ఒక అసిస్టెంటు ఫోర్మెన్: — ఫీఫ్ ఇన్‌స్పెక్టరేట్ (సిస్టమ్స్) చండీగర్. జీతము: రు. 370—500 వయస్సు: 19—35 యేండ్లు. అర్హతలు: ఏరోనాటిక్సు నందు డిగ్రీ లేక ఏరోనాటికల్ ఇంజనీరింగునందు డిప్లమా మరియు ఏరోనాటికల్ ఫీల్డునందు ఒక యేడాది అనుభవం లేక బి. ఎస్. సి., మరియు మెకానికల్ ఫీల్డునందు ముఖ్యముగా డిజైన్, టెస్టింగ్, ప్రొడక్షన్ మరియు ఇన్‌స్పెక్షన్ విషయములందు మూడు యేండ్లు సూపర్‌వైజరీ హోదాలో అనుభవము. ఇన్‌టర్వ్యూకు రెండవ తరగతి రైలుచార్జీలు యివ్వబడును.

2. ఒక అసిస్టెంటు ఫోర్మెన్:—(షెడ్యూల్డు కులములకు టర్మినల్ బాల్స్టిక్స్) రిసర్చి లేబరేటరీ, చండీగర్. జీతము: రు. 370—500. వయస్సు: 18—35 యేండ్లు. అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగు నందు డిగ్రీ మరియు ఒక యేడాది అనుభవము. లేక మెకానికల్ ఇంజనీరింగునందు డిప్లమా మరియు జనరల్ ఇంజనీరింగు వర్క్సు షాపునందు నాలుగు యేండ్ల అనుభవము.

3. ఒక ఆర్టిస్ట్—కమ్—ఫోటోగ్రాఫర్: హిమాలయన్ రేడియో ప్రాసెసింగ్ యూనిట్ రైవూరు, డెహరాడూన్. జీతము: రు. 335—425. వయస్సు: 18—35 యేండ్లు. అర్హతలు: కమర్షియల్ ఆర్టిస్ట్‌గా గుర్తింపబడిన డిప్లమా. సైంటిఫిక్ మరియు టెక్నికల్ ఆర్టు, మరియు ఫోటోగ్రఫీ యందు ఆర్టిస్టుగాను మరియు ఫోటోగ్రాఫరుగాను మూడు యేండ్ల అనుభవము.

4. ఇద్దరు సర్వేయర్లు:—(ఒకటి భవన నిర్మాణమునకు మరియొకటి టెక్స్‌టైల్ (ట్రేడ్‌నకు సంబంధించి, షెడ్యూల్డు తెగల వారికి కేటాయించినది.) జనరల్ డైరెక్టర్ అప్రెంటిస్ షిప్ (ట్రెయినింగు ప్రోగ్రాము, న్యూఢిల్లీ. జీతము: రు. 320—530. వయస్సు: 35 యేండ్లు. అర్హతలు: ఇంజనీరింగ్ టెక్నాలజీ బ్రాంచియందు డిప్లమా మరియు మూడు యేండ్ల పారిశ్రామిక లేక బోధనానుభవము.

5. ఒక ఫిలిం ఎడిటర్:— జీతము: రు. 270—530. వయస్సు: 18—40 యేండ్లు. అర్హతలు: (1) మెట్రిక్యులేషన్ లేక అందుకు సమానము, (2) గుర్తింపబడిన యూనివర్శిటీ నుండి ఫిలిం ఎడిటింగ్ నందు డిప్లమా/సర్టిఫికేట్ మరియు ఫిలిం ఎడిటర్‌గా ఒక యేడాది అనుభవము లేక ఫిలింనిర్మాణపనన్న యందు ఫిలిం ఎడిటింగు పనులందు కనీసము మూడు యేండ్ల అనుభవము. కోరదగినది: గుర్తింపబడిన యూనివర్శిటీ నుండి డిగ్రీ.

6. ఒక జూనియర్ ట్రాన్సులేటర్:—(షెడ్యూల్డుతెగవారికి) జీతము: రు. 150—380. వయస్సు: తేది 23—8—71 నాటికి 30 యేండ్లలోపు. అర్హతలు: (1) డిగ్రీ పరీక్షలో ఇంగ్లీషు ఒక సబ్జక్టుగా గుర్తింపబడిన యూనివర్శిటీ నుండి అర్హుడనందు డిగ్రీ. అభ్యర్థి తన బి.ఏ. పరీక్ష యందు హిందీ ఒక యెలెక్టివ్ సబ్జక్టుగా తీసికొనని యెడల, హిందీలో అవర్సు లేక అందుకు సమానమైన హిందీ అర్హతలు పొందియుండవలెను. లేక కనీసము హైయ్యర్ సెకండరీ పరీక్ష యందైనను హిందీ ఒక సబ్జక్టుగా కలిగి ఇంగ్లీషు మీడియంద్వారాభోధిక్సు, మేథమెటిక్సుమరియు కెమిస్ట్రీలలో పొందిన సైన్సు డిగ్రీ.(2) కనీసము హిందీ నుండి ఇంగ్లీషునకు మరియు ఇంగ్లీషు నుండి హిందీకి ఒక యేడాది తర్జుమా చేసిన అనుభవము.

(5 మరియు 6 వరుస నెంబర్ల యందుగల ఉద్యోగములన్నియు మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్, న్యూఢిల్లీకి చెందినవి.)

7. ఒక కెమెరామెన్ — కమ్—ఫ్లిట్ మేకర్:— డైరెక్టరేట్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ డిపార్టుమెంటు ఆఫ్ అగ్రికల్చర్, న్యూఢిల్లీ. జీతము: రు. 210—425. వయస్సు: 30 యేండ్లలోపు. అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక అందుకు సమానము (ప్రాసెస్ కెమెరా మరియు ఫ్లిట్ మేకింగ్‌నందు అయిదుయేండ్ల అనుభవము.

8. ఒక లిటిగేషన్ అసిస్టెంటు:—(బిల్స్ ఆఫ్ కాస్ట్స్) బ్రాంచి సెక్రటేరియట్, మినిస్ట్రీ ఆఫ్ లా & జస్టిస్, కలకత్తా. జీతము రు. 210—425. వయస్సు: 21—30 యేండ్లు. అర్హతలు: గుర్తింపబడిన యూనివర్శిటీ లేక బోర్డు నుండి మెట్రిక్యులేషన్ లేక అందుకు సమానము. (2)లిటిగేషన్ వ్యవహారములందు ఖర్చు మంజూరు చేయబడుటకు సంబంధించి బొంబాయి / కలకత్తా హైకోర్టు లందలి ఒరిజినల్ సైడునందునాగాని లేక సుప్రీమ్ కోర్టునందునాగాని అవసరము నభవరించి, రూలు మరియు ప్రాక్టీసు మరియు ప్రాసిజరులందు తగినంత ప్రవేశములో అయిదు యేండ్లకు తక్కువగాకుండా పేరుగల సరిసిటర్ ఫరమునందు పనిచేసిన గుమస్తాగా లేక ప్రొఫెషనల్ బిల్ క్లర్కుగా పొందిన అనుభవము లేక సుప్రీమ్ కోర్టు ఉద్యోగిగా లేక హైకోర్టు ఉద్యోగిగా, టాక్సేషన్ ఖర్చులకు సంబంధించిన విషయములందు కనీసము అయిదు యేండ్లకు తక్కువగాని అనుభవము పొందియుండవలెను.

9. ఇద్దరు గ్రేడ్ II జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు:— (మెకానికల్ ఇంజనీరింగ్) (ఒకటి షెడ్యూల్డు కులములకు మరొకటి షెడ్యూల్డు తెగలకు) అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగు నందు డిప్లమా.

10. ఒక గ్రేడ్ II జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంటు (ఫిజిక్సు) (షెడ్యూల్డు తెగల వారికి):— అర్హతలు: ఫిజిక్స్ బి.ఎస్.సి.,

11. ఒక గ్రేడ్ II జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంటు (ఎక్సప్లోజివ్స్) (షెడ్యూల్డు కులములకు) అర్హతలు: కెమిస్ట్రీ, ఫిజిక్సు మరియు లెక్కలతో బి.ఎస్.సి,

12. ఒక గ్రేడ్ II జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్ (ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్) (షెడ్యూల్డు తెగలకు) అర్హతలు: ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్‌నందు డిప్లమా.

13. ఒక గ్రేడ్ II జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంటు స్లైడ్‌సైన్సు (షెడ్యూల్డు కులములకు) అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగ్ నందు డిప్లమా లేక ఫిజిక్సులో బి.ఎస్.సి

14. ఒక స్టెనోగ్రాఫరు: (షెడ్యూల్డు కులములకు) జీతము: రు. 130—300. వయస్సు: 18—24 యేండ్లు. అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక అందుకు సమానము మరియు నిముషమునకు 100 పదములు మరియు స్టెనో

సి.పి.ఐ. సూచన: మార్క్సిస్ట్ పార్టీ చేత్రోసివేత

— ఎన్నికల సర్దుబాట్లపై

విజయవాడ, జనవరి 23 : ఆంధ్రప్రదేశ్ శాసనసభకు నవంబరులో జరిగే ఎన్నికలలో మార్క్సిస్ట్ కమ్యూనిస్టుపార్టీ పోటీ చేయాలని నిర్ణయించిన 30 స్థానాలపై ఎలాంటి రాజీగాని, బేరసారాలిగాని అవకాశం లేదని రాష్ట్ర మితవాద కమ్యూనిస్టుపార్టీకి రాష్ట్ర మార్క్సిస్ట్ కమ్యూనిస్టుపార్టీ తెలియజేసింది.

తమకు బలం గల కేంద్రాలలో తమ అభ్యర్థులను మితవాద కమ్యూనిస్టుపార్టీ బలపరచి, మార్క్సిస్ట్‌పార్టీ బహిష్కరించిన అభ్యర్థులను మద్దతు చేయకుండా ఉంటే కొత్త కాంగ్రెసులో పోటీ చేసే మితవాద కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను తాము బలపరచగలమని కూడా మార్క్సిస్ట్ పార్టీ తెలియజేసింది.

ఉభయ పార్టీల మధ్య సంపూర్ణమయి నివారించాలని మితవాద కమ్యూనిస్టుపార్టీ చేసిన విజ్ఞప్తికి సమాధానంగా, మార్క్సిస్ట్ పార్టీ తన నిర్ణయాన్ని పార్టీ పత్రిక ప్రజాశక్తిలో నేడు ప్రచురించింది.

తమ 11 అంశాల కార్యక్రమం ప్రాతిపదికపై ఏకం కావలసినదిగా మావన్నా ప్రజాతంత్ర పార్టీ లన్నింటికీ మార్క్సిస్ట్‌పార్టీ విజ్ఞప్తి చేసింది. ప్రజాతంత్ర ఉద్యమానికి, తమకు జరుగుతున్న హానిని గుర్తించవలసినదిగా తమదాకా అధికార కాంగ్రెసు శిబిరంలో ఉన్న పార్టీలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తూ, ఆ పార్టీలు వదలుకుని, అధికార పార్టీకి వ్యతిరేకంగా పోరాడడంలో తమతోను, తమ మిత్ర పక్షాలతోను చేతులు కలుపవలసినదిగా కోరింది.

55 అసెంబ్లీ స్థానాలకు పోటీచేయాలని మితవాద కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించింది. వీటిలో పదిస్థానాలలో మార్క్సిస్ట్ పార్టీతో పోటీపడుతుంది. మూడు నియోజక వర్గాలలో మాజీ మార్క్సిస్ట్ సభ్యులకు మద్దతు ఇవ్వాలని కూడా మితవాద కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించింది.

---:o:---

రాష్ట్ర పౌర రక్షణ మండలి ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23 : మంత్రులు, శ్రమిక సంఘాల నాయకులు, అధికారులు సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ పౌర రక్షణ మండలిని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రక్షణ కృషిలో గల పలు అంశాలను నిర్వహించేందుకు ఒక కార్యవర్గాన్ని నియమించటానికి ఈ మండలికి అధికారం వుంటుంది. దాని ప్రకారం 26 మంది సభ్యులతో కార్యవర్గం ఏర్పాటు అయింది.

నిధుల సేకరణ ఉప సంఘానికి శ్రీ పి. వి. నరసింహారావు, సైనికుల కుటుంబాల సంక్షేమ ఉప సంఘానికి శ్రీ పి. రంగారెడ్డి, ధరల స్థిరీకరణ ఉత్పత్తి ఉపసంఘానికి శ్రీ వల్లా సుబ్బారాయుడు, సమాచారం, ప్రచారం ఉపసంఘానికి శ్రీ ఎ. వాసుదేవరావు అధ్యక్షులుగా వుంటారు. నిధుల ఉపసంఘానికి కన్వీనర్ శ్రీ ఎన్. రమేశ్. సైనికుల కుటుంబాల సంక్షేమ ఉప సంఘానికి శ్రీ దిల్ ఖుష్ రావ్, ధరల స్థిరీకరణ, ఉత్పత్తి ఉపసంఘానికి శ్రీ ఆర్. ఇమ్లీరావ్, ప్రచారం సమాచారం ఉపసంఘానికి శ్రీ పి. వాసుదేవరావు కన్వీనర్‌లుగా వుంటారు.

శ్రీయుతులు టి. విశ్వనాథం, కాజ రామనాథం, (ఎం. ఎల్. ఎ.) వాసుదేవనాయక్ (ఎం. ఎల్. ఎ.) టి. సూర్యనారాయణ (ఎం. పి. ఎం. హనుమంతరావు (మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి) కె. బ్రహ్మానందరెడ్డి, (ఎం. ఎల్. ఎ.), కె. విజయభాస్కరరెడ్డి (ఎం. ఎల్. సి.), కె. వి. నరసింగరావు (ఎం. ఎల్. ఎ.), విశాంత సంస్థానాధీశుడు, జి. ఎం. సూరన్న (అఖిలభారత ఉత్పత్తిదారుల సంఘం కార్యదర్శి), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఎం. పి.), ఎస్. బి. పి. నట్వాలి రామారావు (ఎం. పి.), బాలకృష్ణయ్య (ఎం.పి.) ఎ. మాధవరావు (ఎం. ఎల్. ఎ.) బ్రిగేడియర్ కె. బాలచంద్రన్ (ఆంధ్ర నేవల్ గిరియా కమాండర్) అబ్దుల్ అలీఖాన్ (ఎం. పి.), ఈ సంఘానికి శ్రీ ఎల్లి యుబ్బన్ (ఐ.ఎ.ఎస్.) సమావేశ కర్తగా వ్యవహరిస్తారు.

---:o:---

బంగ్లాదేశ్‌కు 20 అంబ్యులెన్సులు

న్యూఢిల్లీ, జనవరి 23 : బంగ్లాదేశ్ ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రజలకు ఉపయోగించే నిమిత్తం 20 అంబులెన్సు శకటాలను యిచ్చటానికి బంగ్లాదేశ్ సహాయ సంఘం వారు ప్రకటించారు. ఈ శకటాలను వాడుకునేటందుకు ఆయోగ్యతల నిమిత్తం కి అక్షరం రూపాయలను కూడా ఈ సంఘం మంజూరు చేసింది.

ఈ సంస్థ సెయిర్మన్ ఎం. సి. పెల్వాడ్ తమ సంస్థ 2—3 కోట్ల రూపాయలు ఆనేక రూపాలలో సహాయం చేసిందని చెప్పారు. తన కార్యక్రమాలకు ఈ నిధిని వినియోగించటం జరుగుతూ వుంటుంది.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు,

హైదరాబాద్, జనవరి 23: ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు జనవరి 26 న ఢిల్లీ వెళతారు. జనవరి 29 ఉదయం యిక్కడకు తిరిగి వస్తారు.

చిత్తూరులో 2145 బస్తాల బియ్యం స్వాధీనం

విమా బృందం చర్య : ఇద్దరు ధాన్యం వర్తకుల అరెస్టు

హైదరాబాద్, జనవరి 23 : పౌర సరఫరాల శాఖ విమా బృందంవారు చిత్తూరులో గత శుక్రవారం ఇద్దరు ధాన్యం వర్తకులనుండి 2145 బస్తాల బియ్యాన్ని స్వాధీన పరచుకున్నారు. ఆ పరకు విలువ మూడు లక్షల రూపాయల మేరకు ఉంటుంది.

ఎక్కువ బియ్యం అమ్మకం చేసినట్లు ఆ వర్తకులు తప్పుడు రసీదులు తయారు చేశారని తెలుస్తున్నది. అంతర్రాష్ట్ర అక్రమ రవాణాకు వీలుగా ఇలా చేసి ఉంటారని తెలుస్తున్నది.

విమా బృందం పోలీసు సూపరింటెండెంట్ శ్రీ గురునాథరావు పై వివరాలను తెలియజేశారు.

వర్తకులను అరెస్టు చేశారు. ఆస్తి స్వాధీనానికి చర్య తీసుకున్నారు.

ఈనెల మొదటి పక్షంలోని 3668 క్వింటాళ్ల అపార ధాన్యాలను తదితర వస్తువులను సామూహిక స్వాధీనం చేసుకోవడం జరిగింది. 47 మంది అంతర్రాష్ట్ర అక్రమ వ్యాపారులను నిర్బంధంలోకి తీసుకున్నారు.

50 శకటాలను కూడా స్వాధీన పరచుకున్నారు. సరిహద్దులలో ఈ సంఘటనలు జరిగాయి.

---:o:---

చైనాతో మామూలు సంబంధాలకై అణ్వస్త్రాల తయారీ

జనసంఘ్ నాయకుని సూచన

జైపూర్, జనవరి 23 : భారతదేశం అణ్వస్త్రాలను తయారు చేయవలసి చైనాతో మామూలు సంబంధాలు ఏర్పడతాయని జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ ఎ. బి. వాజ్‌పేయి భావిస్తున్నారు.

విశ్వభారతి సమావేశంలో ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ భారతదేశం ఏ విదేశం నుండి సహాయం తీసుకోవలసిన అవసరం లేదని అన్నారు. విదేశీ సహాయం ఏదీ కూడా షరతులులేకుండా రాదని, కొన్ని సమయాలలో షరతులలో కనబడవని, కొన్ని సమయాలలో కనబడతాయని ఆయన వివరించారు.

---:o:---

బస్సు, మోటారు సైకిలు ఢీ: ఇద్దరి మృతి

టిమారు, జనవరి 23: ఇక్కడకు ఆయిదు కిలోమీటర్ల దూరంలో గల రాయచరువద్ద ప్రయాణీకుల బస్సు మోటారు సైకిలుతో గత రాత్రి ఢీకొన్నది. ఈ సంఘటనలో మోటారు సైకిలుపై ప్రయాణం చేస్తున్న సోదరులు ఇద్దరు అక్కడికక్కడే మరణించారు.

లోడ్డు ప్రమాదంలో గాయపడిన 10 మంది పాదచారులను ఆసుపత్రిలో చేర్చారు.

అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు : ప్రదేశ్ సంఘాల జాబితాల తనిఖీ ఏర్పాటు

అవసరమైన సందర్భాలలో ఉన్నత అధికార సంఘాల ఏర్పాటుకు కేంద్ర సంఘ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 23 :

రాష్ట్ర శాసనసభలకు జరుగనున్న ఎన్నికలలో పోటీ చేసేందుకు ప్రదేశ్ ఎన్నికల సంఘాలు సిఫార్సు చేసిన కాంగ్రెసు అభ్యర్థుల జాబితాలను తనిఖీ చేసేందుకు, పార్టీ టిక్కెట్లకోసం పోటీపడుతున్న దరఖాస్తుదారుల వాద ప్రతివాదాలను పరిశీలించేందుకు అవసరమైన సందర్భాలలో ఉన్నతాధికార సంఘాలను నియమిస్తారు.

కాంగ్రెసుపార్టీ కేంద్ర ఎన్నికల సంఘం నిన్న సాయంత్రం ఇక్కడ సమావేశమై ఈ మేరకు ఒక నిర్ణయం తీసుకున్నది.

ఆ వెంటనే పార్టీ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య గుజరాత్ జాబితాను తనిఖీ చేసేందుకు శ్రీ ఉమాశంకర్‌దిక్షిత్‌ను, హిమాచల్‌ప్రదేశ్ జాబితాను తనిఖీచేసేందుకు శ్రీ శంకర్‌దయాల్‌సింగ్‌ను, రాజస్థాన్ జాబితాను తనిఖీచేసేందుకు శ్రీ స్వరణ్‌సింగ్‌ను, మహారాష్ట్ర జాబితాను తనిఖీచేసేందుకు శ్రీయుతులు ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్, డి. పి. మిశ్రాలను నియమించారు.

శ్రీ సిద్ధార్థశంకర్‌రాయ్ సూచనన్నై ఉన్నత అధికార సంఘాలను నియమించాలన్న నిర్ణయం జరిగినట్లు, తెలియవచ్చింది.

శ్రీయుతులు దీక్షిత్ శంకరదయాల్‌సింగ్ డి. పి. మిశ్రా, ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్ వెంటనే తమ తనిఖీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌ల నుంచిపోటీ చేసే అభ్యర్థుల విషయము కేంద్ర ఎన్నికల సంఘం నేడు చర్చించేలోగా శ్రీ దీక్షిత్, శ్రీ శంకర్‌దయాల్‌సింగ్ తమ కార్యక్రమాన్ని పూర్తి చేయగలరని భావించబడుతోంది.

శ్రీ శంకర్‌దయాల్‌సింగ్, పి.సి.సి.అధ్యక్షుడు డాక్టర్ సై. ఎస్. ఫార్మర్‌తోనూ, కేంద్ర పరిశీలకులు శ్రీయుతులు నిహార్ రంజన్ లస్కర్, ఎస్. ఎస్. బిష్ లతోనూ నిన్న రాత్రి సమాలోచనలు జరిపారు.

మిగతావారు కూడా వివిధ నాయకులను, భాగస్థులను కలుసుకుంటున్నారు.

భారత్ - బంగ్లా సంబంధాలపై ముజిబ్‌తో ధార్ సుదీర్ఘ చర్చలు

ఉభయ దేశాల ఎగుమతి, దిగుమతి అవసరాలపై నజ్రుల్ ఇస్లాంతో సమాలోచన

ఢాకా, జనవరి 23 : బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి శ్రీ షేక్ ముజిబుర్‌రహ్మాన్, భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రత్యేక దూత శ్రీ డి. పి. ధార్ నిన్న ఇక్కడ మూడు గంటలపాటు జరిపిన సుదీర్ఘ సమావేశంలో భారత్— బంగ్లాదేశ్ సంబంధాలను గూర్చి, సమాలోచన గూర్చి కూలంకషమైన చర్చ జరిగింది.

షేక్ విడుదలైన తరువాత వారు ఇరువురు చర్చలు జరపడం ఇదే ప్రథమం.

ప్రధానమంత్రి శ్రీ రహ్మాన్ నాయకత్వంలోని నూతన బంగ్లాదేశ్ ప్రభుత్వంతో సమాలోచనలు జరపడానికి శ్రీ ధార్ మొన్న ఇక్కడకు వచ్చారు.

నేటి చర్చలకు బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి శ్రీ అబ్దుస్ సమద్ ఆజాద్ కూడా హాజరయ్యారు.

అనంతరం శ్రీ ధార్ భారతదేశం దిగుమతి చేసుకునే పారిశ్రామిక ఉత్పత్తుల పరిమాణం గూర్చి, బంగ్లాదేశ్‌కు భారతదేశం ఎగుమతి చేయగలిగిన ముడిసరుకులను గూర్చి, బంగ్లాదేశ్‌లో ఖనిజాల అన్వేషణలో భారత్ సహకారం గూర్చి, బంగ్లాదేశ్ పరిశ్రమల మంత్రి శ్రీ సయ్యద్ నజ్రుల్ ఇస్లాంతో చర్చలు జరిపారు.

ఆనంతరము శ్రీ నజ్రుల్ ఇస్లామ్ పత్రికావిలేకరులతో మాట్లాడుతూ భారతదేశం జనవరి, జనవరి మధ్యలో, తాలుతో తయారయ్యే మస్త్రులు, న్యూస్‌ప్రింట్ దిగుమతి చేసుకోవచ్చునని, బంగ్లాదేశ్‌కు ప్రత్తి, డీసెల్ నూనె, కొన్ని ఇతర ముడి సరుకులు కావలసి వస్తాయని తెలిపారు.

సిల్హెట్‌లోని చటక్ సిమెంట్ ఫ్యాక్టరీలో తిరిగి పని ప్రారంభించే అవకాశం గూర్చి కూడా తాము చర్చించినట్లు ఆయన చెప్పారు. ఇందుకు చటక్— భోలాగంజల మధ్య గల రజ్జు మార్గాన్ని తక్షణం మరమ్మత్తు చేయవలసి ఉంటుందని, సిమెంటు ఫ్యాక్టరీకి సున్నపురాయి సరఫరా చేసేందుకు అవసరమైన ఈ రజ్జుమార్గాన్ని విమోచన పరాటం సందర్భంగా విచ్ఛిన్నం చేయబడిందని శ్రీ ఇస్లాం వివరించారు.

శ్రీ ధార్ బంగ్లాదేశ్ అధ్యక్షుడు శ్రీ అబు సయ్యద్‌చాదరిని కూడా కలుసుకున్నారు.

రంజీట్రోఫీ క్రికెట్

ఆంధ్రపై తమిళనాడు గెలుపు

గుంటూరు, జనవరి 23 : తమిళనాడు, ఆంధ్ర జట్టుల మధ్య జరుగుతున్న రంజీ ట్రాఫీ క్రికెట్ పోటీలో నేడు మూడవ రోజు తమిళనాడు జట్టు 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. అంతకుముందు ఆంధ్ర జట్టు తన రెండవ ఇన్నింగ్సులో 154 పరుగులకు ఆలవుట్ అయింది.

---:o:---

నక్సలైటు దొమ్మీలో ఒకని హత్య

అగ్గిగూడెం సంఘటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23: ఖమ్మంజిల్లా అగ్గిగూడెం గ్రామంలో నిన్న రాత్రి 15 మంది ఉగ్రవాదులు తుపాకులు, గొడ్డళ్ళు మారణాయుధాలతో డి. గోపయ్య అనేవ్యక్తి యింటిపై దాడి చేసి అతనిని గొడ్డళ్ళతో కొట్టి చంపినట్లు నేటిక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది.

ఉగ్రవాదులు రెండు పార్టీలుగా విడిపోయారు. పోలీసు పహరా అయినారు. దుర్గాపురం పట్టు కోవడానికి పోలీసులు గాలిస్తు

కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలలో సమగ్ర సర్వే

ఫిబ్రవరి 1 నుంచి అమలు : అభివృద్ధి పథకాల తయారీకి కేంద్రం పథకం

హైదరాబాద్, జనవరి 23 : తరచు దుర్భిక్షానికి గురయ్యే మహబూబ్‌నగర్, కర్నూలుజిల్లాలలో సమగ్ర ఇంజనీరింగ్ సర్వేకు సంబంధించిన ఒక కేంద్ర పథకాన్ని ఫిబ్రవరి 1 నుంచి అమలు చేస్తారు.

వ్యవసాయ, పారిశ్రామికరంగాలకు సంబంధించిన వివరాలను సేకరించడానికి వ్యవసాయ శాస్త్ర గ్రాడ్యుయేట్లను, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లను నియమిస్తారు. వీరు తయారుచేసే వివరాలతో జిల్లాలలో అభివృద్ధి కార్యక్రమాలను రూపొందిస్తారు. ఈ సర్వే వల్ల ఈ వివరాలు తెలియడమేకాక, విద్యావంతులైన కొంతమంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశం కూడా చిక్కుతుంది.

ఈ పథకం వివరాలను ప్రణాళికాశాఖ కార్యదర్శి శ్రీ బి. పి. ఆర్. విఠల్ పత్రికలవారికి వివరించారు. ఈ పథకానికి 1973—74 నాటికి సుమారు రు. 53 లక్షలు ఖర్చు అవుతుంది.

వ్యవసాయానికి సంబంధించిన వివిధ వివరాలను, గ్రామీణ జనాభా, వారి ఆదాయాలు, పంటిణీ, నీటిసరఫరాకు ప్రస్తుత సదుపాయాలు, కమ్యూనికేషన్‌లు, విద్యుత్ సరఫరా, మంచినీటి సరఫరా, పారిజనులు, ఇతర పేద ప్రజలకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలు మొదలయిన వాటి వివరాలు ఈ సర్వేలో సేకరిస్తారు.

ప్రతి జిల్లాకు 25 సర్వే బృందాలను పంపుతారు. వీరి పనిని జిల్లా కలెక్టర్లు సమన్వయం చేయటంతోపాటు పర్యవేక్షణ జరుపుతారు. ఈ పనిలో కలెక్టర్లకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు తోడ్పడతారు. ప్రతి బృందంలో ఇద్దరు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు, ఒక జూనియర్ భూసార సర్వేయరు, ఫీల్డ్ అసిస్టెంట్, అటవీదుగురు సర్వే దస్కర్లు ఉంటారు. వీరికి పంచాయితీరాజ్య, పబ్లిక్‌వర్క్స్ శాఖల చీఫ్ ఇంజనీరులు సాంకేతిక సలహాలు ఇస్తారు.

నాలుగవ ప్రణాళిక మిగిలిన కాలములో ఈ పథకాన్ని అమలు చేయడానికి లంగీకరించారు. సర్వేకు ముందు బృందాలకుశిక్షణ ఇస్తారు.

ఈ సర్వేల వల్ల సత్వర ఫలితాలు పొందాలని సాధించాలని భావిస్తున్నందున, ఎన్నికలు లేని కొన్ని నియోజకవర్గాలు నుంచుంటి సర్వే జరుపుతారు. ప్రతి బృందం సంవత్సరములో సుమారు 30 గ్రామాలలో సర్వే పూర్తి చేయవలసి ఉంటుంది.

ఈ పథకానికి అయ్యే ఖర్చును పూర్తిగా భారతప్రభుత్వమే భరిస్తుంది. ఈ పథకంపై వర్తమాన సంవత్సరంలో రు. 3 లక్షలు, 72—73లో రు. 22 లక్షలు, 73—74లో రు. 28 లక్షలు ఖర్చు చేస్తారు.

రామానందతీర్థ వృతికి రామ్‌దేవ్ సంతాపం

హైదరాబాద్ నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రామదేవ్‌స్వామి రామానంద తీర్థ మృతికి సంతాపం ప్రకటిస్తూ, ఇది రాష్ట్రానికి తీరని లోటు అని అన్నారు.

ఎ. పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వి. కృష్ణారావు స్వామి రామానందతీర్థ మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. స్వామిజీ మృతివల్ల కాంగ్రెసు పార్టీకి తీవ్రనష్టం సంభవించిందని ఆయన తెల్పారు.

చొక్కారావు శ్రద్ధాంజలి

రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ చొక్కారావు ఒక సంతాప సందేశం ఇస్తూ బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు కంఠశోషగాఉన్న హైదరాబాద్ సంస్థానం విముక్తి పోరాటాన్ని స్వామిజీ విజయవంతంగా నిర్వహించారని అన్నారు. మాజీ హైదరాబాద్ రాష్ట్రంలో భూసంస్కరణలు ప్రవేశపెట్టడానికి ఆయన కారకులనీ, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన కృషి చేశారనీ అన్నారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఆర్థిక మంత్రి శ్రీ ఎ. భగవంతరావు, శ్రీ ఎం. ఆర్. అప్పారావు, పోలీసుఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ బి. ఎస్. కర్నాన్‌రావు, నగర పోలీసు కమిషనర్ శ్రీ అబ్దుల్‌సలామ్‌ఖాన్, తదితర ఉన్నతాధికారులు కూడా స్వర్గీయ రామానంద తీర్థకు శ్రద్ధాంజలి ఘటించారు.

స్వామిజీ మృతికి సంతాప సూచకంగా అఖిలభారత పరిశ్రమల ప్రదర్శనలోని కార్యకలాపాలనుబట్టి నిలిపివేశారు. ప్రదర్శనను తెరచిఉంచిన, అక్కడఉన్న రేడియో కేంద్రం పని చేయలేదు.

స్విట్జర్లాండ్ సొసైటీ ఇండియాపై స్వామిజీ మృతికి సంతాపం తెలుపుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సమిష్టి కార్యాలయం సంఘం గాంధిభవన్‌లో శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ అధ్యక్షతన సమావేశమై ఒక సంతాప తీర్మానం స్వీకరించింది. స్వామిజీ రాజకీయ దయాత్వం, నిస్వార్థమైన నిర్మాణాత్మక కృషికి జోహారు అర్పించింది.

కారుల ధరల పెంపుదల

న్యూఢిల్లీ, జనవరి 23 : అంబాసిడర్, ఫియాట్, స్టాండర్డ్ కారుల ధరలను పెంచాలని భారతప్రభుత్వము నిర్ణయించినట్లు, ఈ కారుల ధరలు రు. 300 నుండి 600 వరకు పెంచబడినట్లు తెలుస్తున్నది.

1971 డిసెంబరులో సుప్రీంకోర్టు నిర్ణయించిన మార్గదర్శకాల మేరకు ధరల పెంపుదల నిర్ణయించినట్లు కూడా తెలుస్తున్నది.

రాష్ట్ర పౌర రక్షణ మండలి ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23 : మంత్రులు, శ్రమిక సంఘాల నాయకులు, అధికారులు సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ పౌర రక్షణ మండలిని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రక్షణ కృషిలో గల పలు అంశాలను నిర్వహించేందుకు ఒక కార్యవర్గాన్ని నియమించటానికి ఈ మండలికి అధికారం వుంటుంది. దాని ప్రకారం 26 మంది సభ్యులతో కార్యవర్గం ఏర్పాటు అయింది.

నిధుల సేకరణ ఉప సంఘానికి శ్రీ పి. వి. నరసింహారావు, సైనికుల కుటుంబాల సంక్షేమ ఉప సంఘానికి శ్రీ పి. రంగారెడ్డి, ధరల స్థిరీకరణ ఉత్పత్తి ఉపసంఘానికి శ్రీ వల్లా సుబ్బారాయుడు, సమాచారం, ప్రచారం ఉపసంఘానికి శ్రీ ఎ. వాసుదేవరావు అధ్యక్షులుగా వుంటారు. నిధుల ఉపసంఘానికి కన్వీనర్ శ్రీ ఎన్. రమేశ్. సైనికుల కుటుంబాల సంక్షేమ ఉప సంఘానికి శ్రీ దిల్ ఖుష్ రావ్, ధరల స్థిరీకరణ, ఉత్పత్తి ఉపసంఘానికి శ్రీ ఆర్. ఇమ్లీరావ్, ప్రచారం సమాచారం ఉపసంఘానికి శ్రీ పి. వాసుదేవరావు కన్వీనర్‌లుగా వుంటారు.

శ్రీయుతులు టి. విశ్వనాథం, కాజ రామనాథం, (ఎం. ఎల్. ఎ.) వాసుదేవనాయక్ (ఎం. ఎల్. ఎ.) టి. సూర్యనారాయణ (ఎం. పి. ఎం. హనుమంతరావు (మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి) కె. బ్రహ్మానందరెడ్డి, (ఎం. ఎల్. ఎ.), కె. విజయభాస్కరరెడ్డి (ఎం. ఎల్. సి.), కె. వి. నరసింగరావు (ఎం. ఎల్. ఎ.), విశాంత సంస్థానాధీశుడు, జి. ఎం. సూరన్న (అఖిలభారత ఉత్పత్తిదారుల సంఘం కార్యదర్శి), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఎం. పి.), ఎస్. బి. పి. నట్వాలి రామారావు (ఎం. పి.), బాలకృష్ణయ్య (ఎం.పి.) ఎ. మాధవరావు (ఎం. ఎల్. ఎ.) బ్రిగేడియర్ కె. బాలచంద్రన్ (ఆంధ్ర నేవల్ గిరియా కమాండర్) అబ్దుల్ అలీఖాన్ (ఎం. పి.), ఈ సంఘానికి శ్రీ ఎల్లి యుబ్బన్ (ఐ.ఎ.ఎస్.) సమావేశ కర్తగా వ్యవహరిస్తారు.

---:o:---

బంగ్లాదేశ్‌కు 20 అంబ్యులెన్సులు

న్యూఢిల్లీ, జనవరి 23 : బంగ్లాదేశ్ ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రజలకు ఉపయోగించే నిమిత్తం 20 అంబులెన్సు శకటాలను యిచ్చటానికి బంగ్లాదేశ్ సహాయ సంఘం వారు ప్రకటించారు. ఈ శకటాలను వాడుకునేటందుకు ఆయోగ్యతల నిమిత్తం కి అక్షరం రూపాయలను కూడా ఈ సంఘం మంజూరు చేసింది.

ఈ సంస్థ సెయిర్మన్ ఎం. సి. పెల్వాడ్ తమ సంస్థ 2— 3 కోట్ల రూపాయలు ఆనేక రూపాలలో సహాయం చేసిందని చెప్పారు. తన కార్యక్రమాలకు ఈ నిధిని వినియోగించటం జరుగుతూ వుంటుంది.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు,

హైదరాబాద్, జనవరి 23: ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు జనవరి 26 న ఢిల్లీ వెళతారు. జనవరి 29 ఉదయం యిక్కడకు తిరిగి వస్తారు.

మహారాష్ట్ర జాబితా ధనికుల పేర్లమయం

ఐ. సి. సి. పరిశీలకుల విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 23 : శాసన సభకు జరుగనున్న ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ టిక్కెట్లు యివ్వదగిన అభ్యర్థుల పేర్లను మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ధనికులతోనూ, పంచదార కర్మాగారాల అధిపతులతోనూ, పెద్ద పెద్ద భూస్వాములతో నిండివున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశాలకు పరిశీలకులుగా వెళ్ళిన శ్రీ కె. డి. మాలవ్యా, శ్రీ ఆర్. డి. నిన్హాలు పార్టీ కేంద్ర నాయకత్వానికి సమర్పించిన నివేదికలో తెలియజేశారు.

ఇటువంటి వారికి పార్టీ టిక్కెట్లు యివ్వగూడదు కూడా పరిశీలకులు సిఫార్సు చేసినట్లు తెలుస్తున్నది.

మహారాష్ట్రలో జిల్లా కాంగ్రెసు సంఘాలు పంపిన జాబితాలో అంతా ఎక్కువ మంది భూస్వాములు, ధనికులు అభ్యర్థులుగానిలబెట్టు చేయబడ్డారనీ, ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం సమావేశాలలో పరిశీలన ఫలితంగా వీరి సంఖ్య చాలావరకు తగ్గిపోయిందనీ పరిశీలకులు తమ నివేదికలో పేర్కొన్నట్లు కూడా ఎ. ఐ. సి. సి. వర్గాల వలన తెలుస్తున్నది.

సహకార సంస్థల అధ్యక్షులుగా పది సంవత్సరాలకు పైగా పనిచేస్తూ వున్న వారికి పార్టీ టిక్కెట్లు యివ్వరాదని కూడా పరిశీలకులు సిఫార్సు చేశారట.

కాదన వచ్చు సభ్యులుగా సమాచుసేర్పు, సంతకాలుపెంచివున్నారనీ— పంచాయతులలో సహా— పార్టీ టిక్కెట్లు యివ్వకుండా పురుషులుపోటీ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం నిర్ణయించినదని, అయితే కేంద్ర ఎన్నికల సంఘం కొన్ని మినహాయింపులు చేయు అవకాశమని తెలుస్తున్నది.

మహారాష్ట్ర కాంగ్రెసు అభ్యర్థుల జాబితాను పరిశీలించేందుకు సీనియర్ సభ్యులు శ్రీ డి. పి. మిశ్రా, శ్రీ ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్ లకు కేంద్ర ఎన్నికల సంఘం నిన్న అధికారం యిచ్చింది.

కేంద్ర ఎన్నికల సంఘం సమావేశం జరుగనున్నదని కొన్ని గంటలకు ముందు కొంతమంది మహారాష్ట్ర కాంగ్రెసు నాయకులు తమ అభ్యర్థుల పేర్లను ఉపసంహరించుకోవలసి వచ్చిందని తెలుస్తున్నది.

10 దేశాలతో ఐరోపా సమిష్టి విపణి ఏర్పాటు

బ్రిటన్ సహా 4 దేశాలు కొత్తగా ప్రవేశం

బ్రస్సెల్స్, జనవరి 23: ఐరోపాసమిష్టి విపణిలో బ్రిటన్, డెన్మార్క్, ఐర్లాండ్, నార్వేలు సభ్యులుగా చేరాలు. ఆయాదేశాలు గల సమిష్టివిపణి ఇప్పుడు పదిదేశాల విపణిగా విస్తరించింది.

కొత్త ఒప్పందం పై మొదటి సంతకాలు శుక్ర ఆయాదేశాలు మొదట సంతకాలయాయి. అవి లక్సెంబర్గ్, నెదర్లాండ్స్, బెల్జియం, ఇటలీ, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీలు ఆ పెంపుచేశారు. కొత్తగా చేరిన బ్రిటన్, ఐర్లాండ్, డెన్మార్క్, నార్వేలు సంతకాలు చేశాయి.

తరువాత సమావేశం ఇరుగనున్నదని, ఇందులో ఈ నాలుగు దేశాలు సమిష్టి విపణిలో చేరుతాయని తెలుస్తున్నది.

సమిష్టి విపణి ఏర్పడటంవల్ల ఈ దేశాలన్నిటా కృషి జరిగింది. బ్రిటన్ ప్రవేశానికి ప్రధాన కారణం పాత్ర. ఇందులో పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్ ప్రధాన పాత్ర వహించాయి. ఇటీవల సమిష్టి విపణి ఇప్పుడు పదిదేశాల విపణిగా విస్తరించింది.

కొత్త ఒప్పందం పై మొదటి సంతకాలు శుక్ర ఆయాదేశాలు మొదట సంతకాలయాయి. అవి లక్సెంబర్గ్, నెదర్లాండ్స్, బెల్జియం, ఇటలీ, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీలు ఆ పెంపుచేశారు. కొత్తగా చేరిన బ్రిటన్, ఐర్లాండ్, డెన్మార్క్, నార్వేలు సంతకాలు చేశాయి.

తరువాత సమావేశం ఇరుగనున్నదని, ఇందులో ఈ నాలుగు దేశాలు సమిష్టి విపణిలో చేరుతాయని తెలుస్తున్నది.

సమిష్టి విపణి ఏర్పడటంవల్ల ఈ దేశాలన్నిటా కృషి జరిగింది. బ్రిటన్ ప్రవేశానికి ప్రధాన కారణం పాత్ర. ఇందులో పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్ ప్రధాన పాత్ర వహించాయి. ఇటీవల సమిష్టి విపణి ఇప్పుడు పదిదే

వికలాంగులయిన సైనికులకు, మృత వీరుల కుటుంబాలకు తగినంతగా ప్రభుత్వ సహాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23: ఇటీవలి భారత్—పాక్ యుద్ధంలో మరణించిన సైనికుల కుటుంబాల, వికలాంగులయిన సైనికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కొన్ని చర్యలను తీసుకోదలచినట్లు రక్షణ మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నేడిక్కడ తెలియజేశారు.

50శాతం వరకు వికలాంగులయినటువంటి సైనికులు కావాలనుకుంటే సర్వీసులోనే వుండవచ్చునని లేదా రిటైర్ కావచ్చునని, 80 శాతం మేర వికలాంగులయినటువంటి వారికి ఆరుకు అందీస వేతనంలో సమాన మొత్తం పింఛనుగా లభించగలదని ఆయన వివరించారు.

ప్రభుత్వం మరికొన్ని చర్యలను మూడు నాలుగు రోజులలో ఇరారు చేయగలదని ఆయన తెప్పారు.

వికలాంగులయిన సైనికులు, ప్రాణాలు కోల్పోయిన సైనికులకు చెందిన కుటుంబ సభ్యులు ఇదివరలో ఎలాంటి జీవనం గడిపారో అలాంటి జీవనాన్ని కొనసాగించడానికి సహాయం అందుతుంది. ప్రజల దయా ధర్మాలపీద వారు బ్రతకాలన్న కోర్కె మాకు లేదు అని ఆయన ప్రకటించారు.

——ంఃం——

కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు

హైదరాబాద్‌లో దక్షిణ మండల సమావేశంలో చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23: కుటుంబ నియంత్రణకు సంబంధించిన విషయాలు నిన్న ఇక్కడ జరిగిన దక్షిణ మండల సమావేశములో చర్చించ బడింది.

భారత ప్రభుత్వ కుటుంబనియంత్రణ శాఖ డిప్యూటీ కమీషనర్ డాక్టర్ డి. ఎస్. గుప్తా అధ్యక్షత వహించారు.

రాష్ట్ర ఆరోగ్య, వైద్య శాఖ డైరెక్టర్ డాక్టర్ కె. రవీన్‌పాయ్ ఈ సమావేశానికి ప్రారంభోత్సవం జరిపారు.

కుటుంబ నియంత్రణ శాఖ కార్యకర్తలు పురోగత గట్టిగా కృషి చేయనిదే నిర్ణీత కార్యక్రమం పూర్తిగా నెరవేరదని శ్రీ పాయ్ పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన కృషిని ప్రస్తావించి గన్నవరం లో ప్రథమంగా ట్యూబెక్టమీ శిబిరం ఇటీవలే జరిపిన స్థానం విషయంలో ఆంధ్ర మార్గదర్శకమైనదని శ్రీయుత తెలిపారు.

డాక్టర్ గుప్తా మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ మన కార్యక్రమమన్న ముఖ్యోద్దేశ్యాన్ని మరువరాదని, ఈ లక్ష్యాన్నిమరింత ముందుకు తీసుకుని పోవడానికి ఇంతవరకు మనం సాధించిన పనిని సమీక్షించుకోవాలని కోరారు.

తొలుత డాక్టర్ కనకదుర్గాంబ (అదనపు డైరెక్టర్) సదస్యులకు స్వాగతం చెప్పారు. రాష్ట్ర కుటుంబ నియంత్రణ శాఖాధికారి డాక్టర్ పి. అర్జున్‌రావు వందన సమర్పణ చేశారు.

——ంఃం——

క్రైస్తవులకు ప్రాతినిధ్యం

మంత్రి డాక్టర్ దేవానందరావు ఆశ్వాసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23: ఆంధ్ర—రాయలసీమ— తెలంగాణా ప్రాంతాలలో ప్రాంతానికి నాలుగు చొప్పున మొత్తం 12 శాసనసభ స్థానాలను క్రైస్తవులకు కేటాయించాలని తాము ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును అర్థించినట్లు యాత్రిక శాఖా మంత్రి డాక్టర్ పి.హెచ్. దేవానందరావు నేడు పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

ఏ క్రైస్తవులకు తగు ప్రాతినిధ్యం కలుగజేయడం లేదని, నిరసిస్తూ ముగ్గురు క్రైస్తవ నాయకులు నిన్న ఉదయం ఇక్కడ గాంధిభవన్ ఆవరణలో నిరాహారదీక్ష ప్రారంభించారు.

క్రైస్తవులకు ప్రాతినిధ్యం గురించి తాము ముఖ్యమంత్రికి నివేదించామని, ఆయన ఆంధ్రలో నాలుగు స్థానాలు, తెలంగాణాలో ఒక స్థానం కేటాయించగలమని సూచించారని మంత్రి డాక్టర్ దేవానందరావు చెప్పారు.

ఈ సందర్భములో తాము తిరిగి ముఖ్యమంత్రిని, ప్రదేశ్‌కాంగ్రెసు తాత్కాలిక సంఘ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్‌తోను సంప్రదించగలమని ఆయన తెలియజేశారు.

రాష్ట్రంలో 35 లక్షలమంది క్రైస్తవులు ఉన్నారని, ప్రతి లక్షన్నర జనాభాకు ఒక స్థానం ఉండాలని, సదాసమంత్రి తెప్పారని, అందువల్ల తాము కనీసం 12 స్థానాలైనా కేటాయించవలసినదిగా కోరుతున్నామని ఆయన వివరించారు.

అంతకుముందు నిరాహారదీక్ష జరుపుతున్నవారిచే దీక్ష విరమింప జేయడానికి మంత్రి విఫలయత్నం చేశారు. ముస్లిములకు జిల్లాకు ఒక స్థానం కేటాయించి, తమను నిర్లక్ష్యం చేస్తున్నారని క్రైస్తవ నాయకులు విమర్శించారు.

క్రైస్తవ కార్యకర్తల నిరాహార దీక్ష విరమించే, వారి కోరికలను ముఖ్యమంత్రి, ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షులవట్టి ఎంచుకోవడం లేదని వలువురు క్రైస్తవ ప్రతినిధులు విమర్శించారు.

ప్రదేశ్ సంస్థా కాంగ్రెస్ కొత్త అడ్‌హాక్ కమిటీ

జనవరి 25 న గుంటూరులో సభ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23: ప్రదేశ్ స్థాయిలో, అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ, సంస్థా కాంగ్రెసుకు చెందిన పలువురు కాంగ్రెసు కమిటీ కార్యనిర్వాహక అధికారుల నుంచి కార్యనిర్వాహక వర్గాలలోని ఇతర సభ్యుల నుంచీ, లేఖలు అందాయనీ, జనవరి 25 వ తేదీన, గుంటూరులో ఏకా దండయ్యపంతులు హాలులో, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లా కాంగ్రెసు (సంస్థా) కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు, రాష్ట్రంలోని ప్రముఖ పార్టీ సభ్యుల సమావేశం, జరుగుతుందనీ, అఖిల భారత సంస్థా కాంగ్రెసు ప్రధానకార్యదర్శి, శ్రీ రవీంద్రవర్మ నేడొక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశానికి తాము, కార్యవర్గము సభ్యుడు శ్రీ పి. రామచంద్రన్ హాజరు కాగలమని కూడా ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సమావేశంలో వివిధ జిల్లాలలో పార్టీ ప్రస్తుత పరిస్థితిని సమీక్షించి, వచ్చే కొద్ది నెలలో సమర్థవంతంగా పనిచేసే అసెంబ్లీకి జరిగే ఎన్నికలలో పార్టీ పటిష్టవంతంగా వ్యవహరించగలిగేటట్లు చేయుటకు కొత్త అడ్‌హాక్ కమిటీని ఏర్పాటుచేయుటకు తీసుకొనదగు చర్యలను గురించి పరిశీలించగలదని, శ్రీ రవీంద్రవర్మ తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని, వివిధ జిల్లా సంస్థా కాంగ్రెసు కమిటీల సభ్యులు అందరూ, ఇతర ప్రముఖ కార్యకర్తలూ, గుంటూరున జరిగే ఈ సమావేశానికి హాజరవుతారని విశ్వసిస్తున్నాము అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గుంటూరుజిల్లా కాంగ్రెసు(సంస్థా) కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ భీమిరెడ్డి సుబ్బారెడ్డి, (నాల్గవ లైను, అరండల్‌పేట, గుంటూరు) ఈ సమావేశానికి అక్కడ ఏర్పాట్లు చూస్తున్నారు.

శ్రీ రవీంద్రవర్మ, జనవరి 23న విమానంలో, మద్రాసు వచ్చి, 24వ తేది రాత్రి రైలులో శ్రీ పి. రామచంద్రన్‌తోపాటు, గుంటూరు వెడతారు.

రాష్ట్ర సంస్థా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

తాడికొండ, జనవరి 23: రాష్ట్రసంస్థా కాంగ్రెసు యువజన కాంగ్రెసు కార్యకర్తల సంయుక్త సమావేశం 25 వ తేది మంగళవారం గుంటూరువికారాదండయ్య పంతులహాలులో మధ్యాహ్నం 2 గంటలకు కాంగ్రెసు కార్యకర్తల సమావేశం 4 గంటలకు యువజన కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరుగనవని, ఈ పథలో అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ రవీంద్రవర్మ, తమిళనాడు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ రామచంద్రన్ పాల్గొంటారని యువజన కాంగ్రెసు, అడ్‌హాక్ కాంగ్రెసు కమిటీల ఏర్పాటు, రానున్న అసెంబ్లీ ఎన్నికలను గురించి చర్చించుట మొదలగు అంశాలపై చర్చలు జరుగుతాయని, అభిమానులు, కార్యకర్తలు ఈ సమావేశాలను దిగ్విజయంచేయాలని కోరుతూ రాష్ట్రయువజనకాంగ్రెసు ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఆహ్వాన సంఘం కన్వీనరు శ్రీ బొమ్మారెడ్డి కృష్ణార్జున రెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీ కృష్ణార్జునరెడ్డి ఇటీవల ఢిల్లీలో జరిగిన కార్యవర్గ సమావేశాలకు హాజరై తిరిగి వచ్చారు.

కృష్ణాజిల్లాలో వెనుకబడిన జాతుల అభ్యర్థులు

జిల్లా సంఘం సిఫార్సులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 21 : కృష్ణా జిల్లాలో ఈ క్రింది నియోజకవర్గాలకు ఆయా అభ్యర్థులకు కాంగ్రెసు టికెట్లు, ఇవ్వాలని జిల్లా వెనుకబడిన తరగతులు, హరిజనులు, గిరిజనుల కాంగ్రెసు ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘానికి సిఫార్సు చేసింది.

బందరు : శ్రీ పి. లక్ష్మణరావు ఎం. ఎల్. ఎ. (బైస్త) నిడుమోలు : శ్రీ కె. సోమేశ్వరరావు ఎం. ఎల్. ఎ. (హరిజన. తిరువూరు : శ్రీ కోటరామయ్య ఎం. ఎల్. ఎ హరిజన) గుడివాడ : శ్రీ కటూరి సత్యనారాయణరావు (యాదవ) మల్లేశ్వరం : శ్రీ గారిపర్తి నరసింహారాజు (యాదవ) గన్నవరం : శ్రీ పాట్టి గంగయ్య (యాదవ) నందిగామ : శ్రీ మద్దెల సాంబశివరావు (ఎరుకుల) కైకలూరు : శ్రీ చింతా ఆంజనేయులు (కాపు) జగ్గయ్యపేట : శ్రీ ఎన్. సత్యనారాయణ ఎం. ఎల్. ఎ. (కమ్మ)

విజయవాడ తూర్పునియోజకవర్గం

విజయవాడ, జనవరి 17 : సంజీవయ్య కాలనీ కార్యకర్తల అత్యవసర సమావేశం యిక్కడ సంక్రాంతి పండుగ(15.1.72) సాయంత్రం శ్రీ ఎ. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగి రాబోవు ఎన్నికలలో వెనుకపడ్డజాతుల వార్కి, వెనుకపడ్డవర్గాల వార్కి 60శాతంస్థానాలు కేటాయించినందుకు ఎ.ఐ.సి.సి. అధ్యక్షులను, భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని అభినందిస్తూ విజయవాడ పట్టణ తూర్పు నియోజక వర్గానికి వెనుకపడ్డ వర్గాలకు చెంది, ఎన్నో సంవత్సరాల నుండి కాంగ్రెసు వాలంటీరుగా పని చేస్తున్న శ్రీ మద్దిగాబ్రియేలుకు కాంగ్రెసు టిక్కెట్టులొచ్చి గెలిపించగలందిగా కోరుతూ తీర్మానించారు. కాలిపోలిన 600 మంది వాలంటీర్లు అంగీకారంతో యీ తీర్మానాన్ని పి. సి. సి. అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులకు విజయవాడ పట్టణ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులకు అందజెయుటం జరిగింది.

విజయవాడ, జనవరి 21: విజయవాడ పట్టణ షెడ్యూలు కులాల జాతుల వారు పైలరు సేటలో శ్రీ వి. హనుమదాసు అధ్యక్షతన సమావేశమై విజయవాడ తూర్పు నియోజకవర్గానికి కాంగ్రెసు తరపున శ్రీ మద్దా గాబ్రియేలు గార్కి టిక్కెట్టు యిస్తించవలసిందిగా రాష్ట్ర కాంగ్రెసును అఖిలభారత కాంగ్రెసును కోరుతూ తీర్మానించారు.

శ్రీ గాబ్రియేలుకు కాంగ్రెసు టిక్కెట్టు యివ్వటం ద్వారా యీ జాతులలో సోషలిస్టు భావాలు పురికొల్పటానికి మరింత ఉత్సాహం కలుగుతుందని ఆతీర్మానంలో పేర్కొనబడింది.

సంస్థా కాంగ్రెసుకు రాపాటి ఆంజనేయులు రాజీనామా

తెనాలి, జనవరి 23: సంస్థా కాంగ్రెసుకు రాజీనామా ఇచ్చి, కొత్తకాంగ్రెసులో చేరడానికి నిర్ణయించుకున్నట్లు గుంటూరు జిల్లా సంస్థాకాంగ్రెసు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రాపాటి ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలియ జేశారు.

——ంఃం——

శ్రీ రేబాల బుచ్చిరామశేష్ఠి

విజయవాడ, జనవరి23 : ఆంధ్రప్రదేశ్. హరిజన సేవక్ సంఘ అధ్యక్షులు శ్రీ బి. ఎస్ మూర్తి (ఎం. పి.) అఖిలభారత హరిజన సేవక్ సంఘ నియమావళి ననుసరించి శ్రీ రేబాల బుచ్చిరామశేష్ఠి (ఎం. ఎల్. ఏ.)ను కృష్ణాజిల్లా హరిజన సేవక్ సంఘమును అధ్యక్షులుగా నామినేట్ చేసిన రు. శ్రీ శేష్ఠి ఈ పదవిలో మూడు సంవత్సరాలుంటారు.

ఆకాశవాణి

మంగళవారంజనవరి25

హైదరాబాద్—ఎ

(405.4 మీటర్లు)

ఉ:—6.00 వందేమాతరం 6.04మంగళధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 గానసుధ 7.15 గాత్రం 7.45 భగవద్గీత 8.20 విజయవాడ వెళ

మ:—11.45 పాటశాలలకు 12.05 చిత్రసీమ 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 వాద్యగోష్ఠి 1.20 వనితావాణి

సా:— 5.30 గాత్రం 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమలు 7.00 ఆనగ ఆనగ 7.15 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.45 స్వాతంత్ర్యసిద్ధాంతలి 8.00 చిత్రగీంచ వళెను. 8.15 చిత్రసీమ 8.30 ఎస్. రాంలింగశాస్త్రితో సరిచయం 8.45 జనీజన్మభూమిశ్చ 9.15 విజయవాడ వెళ 10.30 జనగణమన.

హైదరాబాద్—బి

(217.4 మీటర్లు)

ఉ:— 6.30 వందేమాతరం 6.40 ఈశ్వర అల్లాతేరేనాం 7.05 రేడియో కళాశాల 7.35 లలితసంగీతం 8.00 హిందూస్థానీ సంగీతం 8.20 ఫిల్మ్‌గానే 9.00 ఖయాల్

మ:— 2.00 స్వరమండల్ 2.20 ఫిల్మ్ గానే

సా:— 5.30 హిందూస్థానీ సంగీతం5.45 చిత్రసీమ 6.10 రంగుల తెర 6.40 ఫిల్మ్ గానే 7.05 కర్ణాటక సంగీతం 7.50 క్రీడారంగసమీక్ష 8.05 ప్రసంగం 8.25 హిందూస్థానీ సంగీతం 9.00 ఫిల్మ్‌గానే 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ:— 5.55 వందేమాతరం 6.04 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.55 వేణువు 7.15 లయవిన్యాసం 7.30 వాద్యబృందం 7.45 సంగీతశకలం 8.20 ముద్దులపళ్లి లక్ష్మీనరసింహశాస్త్రి

మ:— 11.45 పాటశాలలకు 12.05 చిత్రతరంగిణి 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 పకిడిగంటలు 1.30 వనితావాణి

సా:— 5.30 ముద్దులపళ్లి లక్ష్మీనరసింహశాస్త్రి 5.55 స్థానికప్రకటనలు 6.15 పురాణకాలక్షేపం 6.30 కల్పలత 7.15 పంట సీమలు 7.45 యువభారతి 8.15 రాష్ట్రపతి ప్రసంగం 9.15 వీణ 10.05 జాతీయ కవిసమ్మేళనం 11.04 జనగణమన.

మద్రాస్—ఎ

(416.7 మీటర్లు)

ఉ:— 5.55 వందేమాతరం 6.35 సంగీతావృతం 7.45 వాద్యగోష్ఠి 8.00 గోటువాద్యం 9.04 చిత్రగానం

మ:— 12.00 ప్రత్యేక కార్యక్రమాలు 12.04 గాత్రం 12.50 ఎస్. రాధ1.00 స్త్రీలకు 1.30 చిత్రగానం 2.10 గాత్రం 2.30 శ్వాసశాస్త్రుల స్వరకృతులు 3.24 వెల్లిస్తై

సా:— 5.00 వాద్యసంగీతం 5.04గాత్రం 6.30వాద్యసంగీతం 6.45 చిత్రగానం 7.25 నాడోడికథై 8.00 ఇస్తైకోలం 8.15 సినిమాసమీక్ష 8.30 తాళవాద్యకచ్చేరి 9.15 సినిమాసమీక్ష 9.30 హిందూస్థానీసంగీతం 10.05 జాతీయకవిసమ్మేళనం 11.04 జనగణమన.

కడప జిల్లాకు కొత్త కాంగ్రెస్ అభ్యర్థుల రెండవ జాబితా

పార్లమెంటు సభ్యుడు శ్రీ పార్థసారథి పంపిన వైనం: అడ్‌హాక్ సంఘంపై విమర్శ

(స్వకీయ విలేఖరి)

కడప, జనవరి 23 : కడప జిల్లాకు కొత్తకాంగ్రెస్ అభ్యర్థుల ప్రత్యేక జాబితాను ఒకదానిని పార్లమెంటు సభ్యుడు శ్రీ పార్థసారథి పంపారు.

జిల్లాలో శాసన సభ స్థానాలకు అభ్యర్థుల ఎంపిక చేసేందుకు, అభ్యర్థుల పేర్ల జాబితా తయారు చేసేందుకు లూ నెల 17 న లుక్కడ జరిగిన జిల్లా కొత్త కాంగ్రెస్ అడ్‌హాక్ సంఘ సమావేశానికి శ్రీ పార్థసారథి హాజరై వున్నారు.

అభ్యర్థుల ఎంపిక విషయంలో కొన్ని లోపాలు వున్నందున, ముఖ్యంగా రాజంపేట రాయచోటి, కోడూరు, లక్కిరెడ్డిపల్లి నియోజక వర్గాల విషయంలో లోపాలు వున్నందున ఆయన పూర్తిగా అసంతృప్తి చెందారు. అందుచేత ఆయన తాను ఒక ప్రత్యేక జాబితాను పంపారు.

అడ్‌హాక్ సంఘము అభ్యర్థుల జాబితాను ఒక దానిని పంపివుంది.

సంస్థాకాంగ్రెసుకు సంబంధించిన చాలా మంది పేర్లను జిల్లా అడ్‌హాక్ సంఘము సిఫార్సు చేసిందని కాంగ్రెస్ కార్యకర్తల వర్గ మొకటి నిన్న ఆరోపించింది. జిల్లా అడ్‌హాక్ సంఘము విశ్వాసపాత్రులైన కాంగ్రెసు కార్యకర్తలను, రాజకీయ బాధితులను, వెనుకబడిన తరగతులను, అల్ప సంఖ్యాక వర్గాలవారిని నిర్లక్ష్యం చేయడం ద్వారా పి. ఇ. పి, కేంద్ర ఎన్నికల సంఘాల ఆదేశాన్ని ఉల్లంఘించినదని యీ వర్గము వారు అంటున్నారు.

తాము చాలామంది శాసన సభ్యులు, ప్రముఖ కాంగ్రెస్ వాదులు, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్‌ను, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును కలుసుకొని, జిల్లా అడ్‌హాక్ సంఘము దాదాపు పదిమంది సంస్థా కాంగ్రెసు వాదుల పేర్లను సిఫార్సుచేసిన విషయాన్ని వారికి ఎరుకపరచామని కోడూరు పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. శేషారెడ్డి చెప్పారు.

కడపజిల్లా కొత్తకాంగ్రెస్ కార్యకర్తల సంఘం సహాయ కార్యదర్శి శ్రీ వి. ఆదినారాయణగుప్త యిలా ప్రకటిస్తున్నారు:

జిల్లా కొత్తకాంగ్రెస్ అడ్‌హాక్ సంఘం కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాన్ని త్రిణీకరించి కుల, వర్గతత్వాలకు లోనైనది. ఆరణేగాకుండా 1971 లో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో కేంద్ర సంఘం ఆదేశాలను తిరస్కరించి, సంస్థా కాంగ్రెస్ అభ్యర్థులను బలపరచి కొత్తకాంగ్రెసును దూషించిన వారికిస్థి, కొత్త కాంగ్రెసులో చేరిన సంస్థా కాంగ్రెస్ నాయకులకున్నూ అధిక ప్రాధాన్యత నిచ్చి వారిపేర్లను సిఫార్సుచేసింది. ఇందుకు నిరసన తెలుపు తున్నాను.

కర్నూలు జిల్లాలో ఏకగ్రీవ జాబితా

ఉప ముఖ్యమంత్రికి స్వాగతం

కర్నూలు, జనవరి 23: జిల్లాలోని 12 శాసనసభ నియోజక వర్గాలనుండి పోటీ చేయడానికి జిల్లా కాంగ్రెసు సంఘం (అడ్‌హాక్) ఈ దిగువ పేర్లు గల జాబితాను సిఫారసు చేసింది.

ఆదోని: టి. జి. తిమ్మయ్యశెట్టి, హెచ్. ఎస్. సీతారామిరెడ్డి, హెచ్. సత్యనారాయణరావు.

ఆలూరు: ఎస్. వీరన్న. బి. పెదహనుమంతప్ప. శ్రీమతి ఎస్. కె. దేవమ్మ.

ఎమ్మిగనూరు: పి. ఒ. సత్యనారాయణరాజు కె. ఆర్. హనుమంతరెడ్డి, శ్రీమతి జెల్లం రాఘవరెడ్డి.

కోడుమూరు: పి. రాజరత్నారావు. డి. మునిస్వామి. హెచ్. వెంకట్రాముడు.

ప్రత్తికొండ: కె. బి. వరసప్ప. పి. రామకృష్ణారెడ్డి. పి. రామచంద్రారెడ్డి.

డోన్: కె. విజయభాస్కరరెడ్డి. (మాజీ మంత్రి) కె. ఇ. మాడన్న, ఎ. చక్రపాణి.

కర్నూలు: కె. నాగిరెడ్డి, ఎం. జి. రామమూర్తి, శ్రీమతి టి. కె. రాజమ్మ.

నందికొట్కూరు : ఎ. వెంగళరెడ్డి, మద్దూరు సుబ్బారెడ్డి. బి . పి. శేషశయనరెడ్డి.

నంద్యాల: ఎస్. బి. నబిసాహెబ్. బొజ్జా వెంకటరెడ్డి. పనుపుల సుబ్బారాయుడు, చెట్టి. పాల్యం: ఇ. అయ్యపురెడ్డి, శివభాస్యం. ఎస్. సోమన్న.

కోయిలకుంట్ల: బి. వి. సుబ్బారెడ్డి (ఉప ముఖ్యమంత్రి) బి. వి. నాగిరెడ్డి, బి. రామస్వామిరెడ్డి.

ఆళ్ళగడ్డ: బి. తిమ్మారెడ్డి, సి. పి. తిమ్మారెడ్డి. అబ్దుల్ ఖాదర్.

ప్రత్తికొండ నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి జిల్లా కాంగ్రెసు అడ్‌హాక్ సంఘ ఉపాధ్యక్షులు శ్రీ పి. రామకృష్ణారెడ్డి రాజీనామా చేశారు. శ్రీ బి. జి. ఎల్లయ్య అడ్‌హాక్ సంఘం కోశాధికారిగా నామినేట్ అయినారు. (స్వ.వి.)

చిత్తూరు జిల్లా కాంగ్రెసు అభ్యర్థులు

చిత్తూరు, జనవరి 23: చిత్తూరుజిల్లా కాంగ్రెసు అడ్‌హాక్ సంఘం రత్నబాయి శ్రీనివాసరావు అధ్యక్షతను సమావేశమై, శాసనసభకు ఈ జిల్లానుంచి ఉన్న స్థానాలకు దిగువ అభ్యర్థుల పేర్లను ఏకగ్రీవంగా సిఫారసు చేసింది.

సమావేశానికి శ్రీ ఎం. శివారెడ్డి(రాష్ట్ర కాంగ్రెసు పరిశీలకుడు), రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ గోపాలనాయుడు హాజరయ్యారు.

జిల్లా అడ్‌హాక్ సంఘం సిఫార్సు చేసిన అభ్యర్థుల పేర్లు: కుప్పం— శ్రీ డి. వెంకటేశం(ఎం. ఎల్. ఎ.), శ్రీ డి. రామబ్రహ్మం పలమనేరు— శ్రీ టి. సి. రాజన్ (ఎం. ఎల్. ఎ.), శ్రీ ఎ. అమర్‌నాథ్, శ్రీ ఎం. ఎం. రత్నం శ్రీ పి. సుబ్రహ్మణ్యం, మదనపల్లి— శ్రీ జి. నరసింగరావు (ఎం. ఎల్. ఎ.), శ్రీ నూతి రాధాకృష్ణయ్య, శ్రీ రత్నకొండ నరసింహారెడ్డి వాయలుపాడు— శ్రీ పి. తిమ్మారెడ్డి (మాజీ మంత్రి), శ్రీ కరుణాన్, శ్రీ ఎన్. అమర్‌నాథరెడ్డి, పీలేరు— శ్రీ జి. వి. చంద్రశేఖరరెడ్డి, శ్రీ కె. సిద్దయ్యనాయుడు, శ్రీ పి. ఎన్. గురువారెడ్డి, శ్రీ ఆర్. ఎం. రత్నం, శ్రీ కాళహస్తి— శ్రీ బి. జి. సుబ్బరామిరెడ్డి (ఎం ఎల్. ఎ.), శ్రీ ఎ. బలరామిరెడ్డి (మాజీమంత్రి) పుత్తూరు— శ్రీ ఇ. వి. గోపాలరాజు, శ్రీ పి. భక్తవత్సలు, శ్రీ జి. హనుమంతనాయుడు, బంగారుపాలెయం— శ్రీ ఎం. మునుస్వామి (ఎం. ఎల్. ఎ.) శ్రీ దాస్ (మాజీ ఎం. పి.) శ్రీ జె. వెంకటస్వామి, చిత్తూరు— డా. పి. వి. ఎల్. నారాయన్ (ఎ. ఐ. సి. సి. సభ్యుడు), శ్రీ డి. ఆంజనేయులు నాయుడు (ఎం. ఎల్. ఎ.), శ్రీ పి.పీరరాఘవులు, శ్రీ పి. శ్రీనివాసులు నాయుడు, వేపంజేరి— శ్రీ మునుస్వామియప్ప (ఎం. ఎల్. ఎ.), శ్రీ బి. అర్కుగం, శ్రీ ఎ. మాణిక్యం , పుంగనూరు— శ్రీమతి రాణి సుందరమణి (ఎం. ఎల్. ఎ.), తంబాలపల్లి— శ్రీమతి టి. ఎన్. ఆనమాయమ్మ (ఎం. ఎల్. ఎ.), నగిరి— శ్రీ కె. గోపాల నాయుడు (మంత్రి), సత్యవేడు— శ్రీ టి. వెంకటస్వామి, శ్రీ టి. వి. చంగలరాయులు, శ్రీ హెచ్. ధర్మలింగం, శ్రీ కె. సుబ్బయ్య.

——ంఃం——

కాంగ్రెసు కార్యకర్తలకు శ్రీ భగవంతరావు హెచ్చరిక

(స్వకీయ విలేఖరి)

చీరాల, జనవరి 23 : పార్టీ ఏ అభ్యర్థిని నిర్ధారణ చేస్తే,ఆ అభ్యర్థిని అన్నివిధాల బలపరచటం, కాంగ్రెసు కార్యకర్తల కనీస ధర్మం, అంతేగాని, తమకు అభ్యర్థి నచ్చలేదని ప్రత్యక్షంగానో పరోక్షంగానో వ్యవహరించుట క్రమశిక్షణకు విరుద్ధం అని శ్రీ అనగాని భగవంతరావు బాపట్లలో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలోకార్యకర్తలను హెచ్చరించారు. రాష్ట్రంనుండి రక్షణ నిధికిరు. 10కోట్లు ఇచ్చుటకు ముఖ్యమంత్రి సంకల్పించారని, అందుకుగాను నిధులమధారాలంగా ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

బాపట్ల పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ దొప్పలపూడి సుబ్బరావు అధ్యక్షత వహించారు. బాపట్ల తాలూకానుండి వేరుచేసి, చీరాల తాలూకా ఏర్పాటు చేయుటం పరిపాలనా సౌలభ్యం కోసరం చేయబడినదేగాని, దానికి ఎవరిని నిందించవలదని పార్లమెంటు సభ్యులు శ్రీ పి. అంకిరెడు ప్రసాదరావు కోరారు.

శ్రీయుతులు వి. ఎల్. సుందరరావు, టి. సోమయ్య, కె. వెంకట్రావులు ప్రసంగించారు.

శ్రీ విక్రమ సిరాభాయ్ అకాల మరణానికి సానుభూతి ప్రకటించారు.

ఇందిరా గాంధికి పౌర సన్మానం

తిరుపతి పురపాలకసంఘం నిర్ణయం

చిత్తూరు, జనవరి 23: ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఫిబ్రవరి 3 వ తేదీన తిరుపతి వచ్చినప్పుడు ఆమెకు పౌరసన్మానం చేయాలని తిరుపతి పురపాలక సంఘం మొన్న గురువారం నాడు సమావేశమై తీర్మానించింది.

పురపాలక సంఘం భవనానికు శంకుస్థాపన చేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును కోరాలనికూడా నిర్ణయించారు. మునిసిపల్ బస్టాండుకు శంకుస్థాపన చేయవలసిందిగా పురపాలక శాఖ మంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావును కోరాలని నిర్ణయించారు. పురపాలక సంఘం సమావేశానికి ఉపాధ్యక్షుడు శ్రీ పి. వెంకటమునిచెట్టి అధ్యక్షత వహించారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఫిబ్రవరి 3 వ తేదీ కళ్యాణి నీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం (గ్రౌండ్) సమీపాన బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

——ంఃం——

మోడరన్ రూఫింగ్స్ సంస్థ సత్వరాభివృద్ధి

నిడదవోలు, జనవరి 23: ఇక్కడికి సమీపంలో గల తాడిమళ్ల గ్రామంలో నెలకొల్పబడిన మోడర్న్ రూఫింగ్స్ సంస్థను ఇటీవల పత్రికా ప్రతినిధులు సందర్శించి, ఫ్యాక్టరీలో వుత్పత్తి కార్యకలాపాన్ని పరిశీలించారు.

ఈ ఫ్యాక్టరీలో గృహములు గిడ్డంగులు, వసారాలు వగైరాల కప్పులకు వుపయోగపడే తేలికరకం డోర్యా రేకులను ఇంకా ఇతర రేకులను ఉత్పత్తి చేస్తున్నారు.

రాష్ట్ర లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ సహకారంతో గత జిల్లా మామలో ఈ ఫ్యాక్టరీ స్థాపించబడినది. అప్పటిముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేసినారు. ఇలాంటి సంస్థ మన రాష్ట్రములో యిదే మొదటిది. దేశంలో రెండవది.

ఇక్కడ తయారయ్యే డోర్యా రేకులు. ఇండ్లకు, విద్యాసంస్థలకు, గిడ్డంగులకు, పశువుల, కోళ్ల శాలలకు సైక్లుపులు గాను పార్టిషన్ వాల్బుగాను ఉపయోగించవచ్చును ఇవి తేలికగా వుంటూ స్వల్ప ధరలకు లభ్యమవుతాయి. ఈ రేకులపై వాతావరణ, పథాలపం వుండదు. బిగించడానికి సాంకేతికమైన పనితనం కూడా అవసరం లేదు. సీటిని రోడ్లు మీద లభించే చిత్తు కాగితాలు వగైరాలు ముడి వస్తువులుగా తయారు చేస్తారు. ఇందువలన అనేకమంది జీవనోపాధి కలగడం జరిగింది.

ఈ ఫ్యాక్టరీలో రోజుకు 50 వేల చదరపు అడుగుల రేకులు వుత్పత్తి జరుగుతున్నది.

ఈ సంస్థ సత్వర అభివృద్ధికి శ్రీయుతులు కె. రామారావు (మేనేజింగ్ డైరెక్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు మరియు భవనముల శాఖ

చిలో టెండరు నోటీసు నెం. 19/71

క్రింద కనుపరచిన తారు రోడ్డు వేయు పనికి, అనంతపురము జిల్లా రహదారులు, మరియు భవనములు ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు వారిచే రిజిస్టరు చాయిన క్లాసు I కంట్రాక్టరుల నుండి మార్చి 15—2—72వ తేదీన సాయంత్రము 3—00 గంటలవరకు వారి ఆఫీసు నీలు చేయబడిన టెండర్లు స్వీకరింపబడును. పదరు టెండర్లు అదే దినమున సాయంత్రము 3—15 గంటలకు తెరువబడును.

టెండరు ఫారములు ఆఫీసు పనివేయుకాలములో 9—2—72 నుండి 11—2—72 తేదీ వరకు టెండరు ఫారము ఖరీదు Roads and Buildings III O. Rకు అనంతపురము, రహదారులు, మరియు భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు వారి పద్దునకు జమ కట్టి చలానా దరఖాస్తులో జతపరచి ఆఫీసులో పొందవచ్చును. టెండరు ఫారము ఖరీదు ఎటువంటి పరిస్థితిలోను వాపసు ఇవ్వబడదు.

దరావత్తు సొమ్ము డిపాజిట్టుకు అనంతపురము, రహదారులు, మరియు భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు వారి పద్దునకు జమకట్టి చలానా టెండరుతో జతపరచవలెను. దరావత్తు సొమ్ము కట్టిన చలానా టెండరుతో జతపరచనిచో టెండరు ఒప్పుకోబడదు. ఇతర వివరములు 1—2—1972 తేదీ నుండి ఆఫీసు పని వేయు కాలములో తెలుసుకొనవచ్చును. ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు, రహదారులు మరియు భవనముల శాఖ, అనంతపురము. కొన్ని లేక అన్ని టెండర్లను కారణము తెలియపరచక నచ్చరము లేకుండనే తిరస్కరించుటకు అధికారమున్నది.

మని వివరము.

వరుస నం.	పని వివరము	కంట్రాక్టు వ్యవధి	ప్రథమ దరావత్తు	టెండరు పనిపూర్తి షెడ్యూలు వేయు ఖరీదు	కాలము
1.	మామిళ్లకుంట—పుట్టపర్తి రోడ్డు కిలోమీటరు 0.0 నుండి 9.0 వరకు తారురోడ్డు వేయుట.		రు.	రు.	
		టోమన్	2700/-	20.60	9 నెలలు

(సం) పి. పి. రామలింగారెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు,
రహదారులు మరియు భవనముల శాఖ,
అనంతపురము.

ఫారం ఎస్.టి.యు. (స్కీం నెం. 7 ఎ572)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

(1964, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలలోని 315 వ నిబంధన)

ఈ క్రింది షెడ్యూలు—I తెలిపిన పట్టిన ప్రాంతము/మార్గమునకు సంబంధించి రోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసును ప్రజల శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని సమర్థవంతమైన, చౌకైన, పాదుకైన, క్షేమముగా రోడ్డు రవాణా సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌చే నడుపబడుటకు రాష్ట్ర రవాణా సంస్థ పుద్దేశ్యము కలిగియున్నది.

ఇందు నిమిత్తము రాష్ట్ర రవాణా సంస్థ ఈ క్రింది షెడ్యూలు II లో వివరించిన పథకమునొకదానిని రూపొందించి, 1939 నం. మోటారు వాహనముల చట్టము, సెక్షన్—68—సి క్రింద ప్రజల ఎరుక నిమిత్తము యిందు ప్రకటించబడుచున్నది.

షెడ్యూలు I

1. ఈ పథకము క్రింద ఉద్దేశించిన ప్రాంతం లేక మార్గము — నెల్లూరు నుండి మద్రాసు.

షెడ్యూలు II

1. మార్గము (బయలుదేరు స్థలము, గమ్యస్థానము, మార్గ మధ్యమున గల ముఖ్య స్టేషనులు) మార్గం దూరం — నెల్లూరు నుండి మద్రాసు, వయా—గూడూరు, సాయుడు పేట, తడ, (172 కి. మీ.)
2. ప్రాంతం (మార్గములు పేర్లు బయలుదేరు స్థలములు, గమ్యస్థానములు, మార్గ మధ్యమునగల ముఖ్య స్టేషనులు, మార్గం పొడవు.) —
3. టవున్ సర్వీసు లేక మఫిషిలుల్ సర్వీసా లేక రెండూనా — మఫిషియుల్‌సర్వీసు (స్టేజి కారేజి.)
4. ఒక్కొక్కమార్గమున ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక మరియొక విధంగా మినహాయించి, రాష్ట్ర రవాణా సంస్థ నడుప దలచివగరిష్ట కనిష్ట బండ్ల సంఖ్య. — మార్గమునొక్క కొన్ని పొర్షనులవరకు స్టేజి కారేజి పర్మిట్లు కలిగి యున్న వ్యక్తులను, ఇతర రాష్ట్ర రవాణా సంస్థలను మినహా ఇతర వ్యక్తులను పూర్తిగా మినహాయించి ఈ క్రింది సంఖ్యలో బస్సులు నడిపే ఉద్దేశ్యము గలదు.
   (ఎ) గరిష్ట సంఖ్య ..... 6 బస్సులు
   (బి) కనిష్ట సంఖ్య ..... 2 బస్సులు
   (సి) స్థానము ..... నెలూరు
   (డి) కెపాసిటీ ..... 31 నుండి 51 సీటింగ్‌కెపాసిటీలో
5. ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక మరియొకవిధంగా మినహాయించి, రాష్ట్ర రవాణా సంస్థ నడుపదలచిన గరిష్ట, కనిష్ట ట్రిప్పుల సంఖ్య. — మార్గమునొకొన్ని పొర్షనులకు స్టేజి కారేజి పర్మిటు కలవారిని, ఇతర రాష్ట్ర రవాణా సంస్థలను మినహాయించి ఇతర వ్యక్తులను పూర్తిగా మినహాయించి ఒక్కొక్క మార్గమున ఈ క్రింది ట్రిప్పులు నడిపే ఉద్దేశ్యములేదు.
   (ఎ) గరిష్ట సంఖ్య ..... 9 రౌండ్ ట్రిప్పులు
   (బి) కనిష్ట సంఖ్య ..... 2 రౌండ్ ట్రిప్పులు
6. సర్వీసు నెయింటనెన్సుకు, ప్రత్యేక సందర్భములలో నిర్వహణకు రిజర్వులో ఉంచదలచిన బస్సుల సంఖ్య — షెడ్యూలుసర్వీసుల నిర్వహణకు అవసరమయ్యే మొత్తం బస్సుల సంఖ్యలో 12½ శాతం బండ్లు రిజర్వులో వుంచబడును.
7. బస్సులు నిలిపి యుంచుటకు, మెయింటనెన్సు మరమతులకు చేయుగలిగిన ఏర్పాట్లు — నెల్లూరువద్ద గల డిపోలో బండ్లు నిలుపుటకు మెయింటనెన్సు, మరమతులకు ఏర్పాట్లు గలవు.
8. ప్రయాణికుల వసతి సౌకర్యములకు చేయు ఏర్పాట్లు — ముఖ్యకూడలి ప్రాంతములలో బస్ స్టేషన్లు షెల్టర్ షెల్టర్లు నిర్మించే ఉద్దేశ్యము కలదు. మరియు మేము కాలములో ముఖ్యప్రదేశములలో మంచి నీటి సౌకర్యము కూడ ఏర్పాటు చేయబడును.
9. నడుపదలచిన సర్వీసుల రాకపోకలు వివరించే పట్టీలను మార్గము మీది స్టాండులు, హోటళ్ల వద్ద ప్రదర్శించే ఏర్పాట్లు. — ముఖ్యకూడలి ప్రాంతములలో అనగా బస్ స్టేషన్లు నిర్మించే స్థలములలో షెల్టర్లు బోర్డులు నెలకొల్పబడును.
10. ప్రయాణికులతోపాటు అదనముగా పశువులకు కూడా అనుమతించెదరా? — వార్తాపత్రికల పార్శెళ్ళు, మనుష్యులు వెంటరానటువంటి పార్శెళ్ళు, పోస్టల్ మెయిల్ సంచులు, పోలీసువారు, వారి స్వంత లగేజీలతోపాటు అనుమతించెదరు.
11. రాష్ట్ర రవాణా సంస్థ యివ్వదలచినమరి యేదేని సమాచారము.

స్టేషన : ముషీరాబాద్,
హైదరాబాద్,
తేది : 10—1—1972.

(సం) జనరల్ మేనేజర్,
ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్,
(రాష్ట్ర రవాణా సంస్థ.)

ఒంగోలు ప్రాంతంలో ఇనుప ఖనిజం త్రవ్వకం ప్రాజెక్టు

రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థనపై కేంద్ర గనుల మంత్రిత్వశాఖ పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 23: ఆంధ్రప్రదేశ్‌లో ఒంగోలు ప్రాంతంలో ఇనుపఖనిజం త్రవ్వకాన్ని భారీ ఎత్తున వాణిజ్య ప్రాతిపదికన్నై చేపట్టవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని కేంద్రగనుల, లోహాల మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నది అని మంత్రిత్వశాఖ అధికారి ఒకరు నిన్నిక్కడ తెలియజేశారు.

భారత భూగర్భ సర్వే సంస్థ (జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా), ఆంధ్రప్రదేశ్ గనులు, భూగర్భ విషయాలశాఖ ఒంగోలు ప్రాంతంలో ఇనుపఖనిజం లభించే ఇనుపఖనిజం గురించి సవివరంగా అన్వేషణ నిర్వహించినవని, కేంద్రానికి, యీ సంవత్సరంలో అందజేసిన ఒక నివేదికలో, రాష్ట్ర ప్రభుత్వం తెలియ చేసింది. పరిశీలనా ప్రోత్సాహకరంగా వున్నవని కనుగొనటం జరిగింది. అందుచే ఆ ప్రాంతంలో ఇనుపఖనిజాన్ని త్రవ్వకాన్ని భారీ ఎత్తున చేపట్టవలసిందిగా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించింది. కేంద్రం గనుక చివరకు రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థనను అంగీకరించేపక్షంలో త్రవ్వకం ప్రాజెక్టు పనిని చేపట్టవలసిందిగా జాతీయ ఖనిజ అభివృద్ధి సంస్థను కేంద్రం కోరే అవకాశం వున్నది.

ప్రస్తుతం న్యూఢిల్లీలోవున్న యీ సంస్థ ప్రధాన కార్యాలయాన్ని వచ్చే వీకెండ్ నాటికే హైదరాబాద్‌కు తరలించటం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లో ఇనుపఖనిజం లభించే తావులు కర్నూలు, అనంతపురం, కడప, నెల్లూరు, పెద్దపల్లి, కృష్ణా, ఆదిలాబాద్, విశాఖపట్నం జిల్లాలలో కూడ కనుగొనబడినది.

రాష్ట్రంలో 400 మిలియన్ టన్నుల మేరకు ముడిఇనుము లభించే గనులున్నవి. త్రవ్వకం ప్రాజెక్టు భారీ ఎత్తున ఏదీ యింతవరకు చేపట్టబడలేదు.

సింప్సన్ గ్రూప్ కంపెనీల కార్మికసంఘం

అధ్యక్షపదవికి కత్తూరు గోపాల్ రాజీనామా

మద్రాసు, జనవరి 23: సింప్సన్ గ్రూప్ కంపెనీల కార్మిక సంఘం అధ్యక్ష పదవికి డి. ఎం. కె. కార్మిక సంఘ నాయకుడు శ్రీ కత్తూర్ గోపాల్ నిన్న రాజీనామా చేశారు.

శ్రీ గోపాల్ నిన్నిక్కడ ఒక ప్రకటన చేస్తూ తమిళనాడులో పారిశ్రామిక శాంతి ప్రయోజనాల దృష్ట్యా, ఈ యూనియన్ నుంచి తాను, తదితర కార్యవర్గ సభ్యులు రాజీనామా చేస్తున్నామని తెలియజేశారు.

డి. ఎం. కె. అనుకూల వర్గ నాయకులు పోజరు పట్టీలో సంతకాలు చేసిన తరువాత పనిచేయనందుకు నిరసనగా డి. ఎం. కె. వ్యతిరేక కార్మికులు గత గురువారము నుంచి పని నిలుపుదల సమ్మె చేస్తున్నారు.

మద్రాసులో సభలు.

ఊరేగింపులపై నిషేధం

మద్రాసునగరంలో 15 రోజుల వరకు సభలు, వూరేగింపులు నిషేధించారు.

నగరంలో మొన్న రాత్రి మరి ఉద్రిక్తత పెరిగినట్లు పోలీసు కమిషనరు తెలియజేశారు.

ఉత్తర మద్రాసులోని సెంబియం ప్రాంతములో సింప్సన్ గ్రూపు కంపెనీలు ఉన్న ప్రాంతంలో ఉద్రిక్తత హెచ్చింది.

ఒక కంపెనీ ముందు సింప్సన్ కంపెనికి చెందిన కారును కార్మికులు తగులబెట్టారు.

బంగ్లాదేశ్‌కు భారత్ విమానాలు

ఢాకా, జనవరి 23: బంగ్లాదేశ్‌లో అంతరంగిక వైమానిక సర్వీసులు పునరుద్ధరించబడుటకు తక్షణమే రెండు పాకర్ ఫ్రెండ్‌షిప్ విమానాలను బంగ్లాదేశ్ అదీనం చేయటానికి భారత్ నిర్ణయించింది.

ఈ విషయాన్ని భారత ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల ముఖ్య సలహాదారు బంగ్లాదేశ్‌లోని భారతీయ వాణిజ్య ప్రతినిధి వర్గం నాయకుడు, డాక్టర్ ఆశోక్ మిత్రా నిన్నరాత్రి విలేకరుల సమావేశంలో తెలియ చేశారు.

వచ్చే కొద్ది రోజులలో ఆ విమానాలు యిక్కడకు చేరుకొన గలవని ఆయన తెలియజేశారు.

---:o:---

కేరళ ఉద్యోగుల జీతాల పెంపు

తిరువనంతపురం, జనవరి 23: 1972 జనవరి 1 నుంచి లెక్కగా, కేరళ ప్రభుత్వం తన ఉద్యోగులకు జీతాలను తాత్కాలికంగా రు. 7 నుంచి రు. 10 వరకు పెంచుతున్నట్లు, నిన్న ప్రకటించింది. ఎయిడెడ్ స్కూళ్ల సిబ్బంది జీతములో కూడా ఈ పెంపుదల ఉంటుంది.

దీని ద్వారా రాష్ట్రానికి అదనంగా అయ్యే తాత్కాలిక వ్యయం, రు. 3.25 కోట్లు అని ఆర్థికమంత్రి శ్రీ కె. టి. జార్జి, విలేకరుల సమావేశములో చెప్పారు.

ఈ పెంపుదల ద్వారా, మొత్తము 3.25 లక్షలమంది ఉద్యోగులకు లాభిస్తుందని అన్నారు.

50 లక్షల పైగా శరణార్థులు బంగ్లాదేశ్ చేరిక

కలకత్తా, జనవరి 23: భారత్‌లో ఉన్న దాదాపు ఒక కోటి మంది బంగ్లాదేశ్ శరణార్థులలో ఇప్పటికి సగం మందికి ఎక్కువగా వారి స్వగ్రామాలకు తిరిగివెళ్లారు.

సుమారు ఒక వెల క్రితం అధికారికంగా తరలింపు ఆరంభం అయినప్పటినుంచీ ఇప్పటికి మొత్తం 50,12,354 మంది భారత్‌లోని వివిధ రాష్ట్రాలనుంచి, బంగ్లాదేశ్ వెళ్లారు.

ఆయా రాష్ట్రాలనుంచి వెళ్లిన శరణార్థుల సంఖ్య పశ్చిమబెంగాలు—33,40,906 త్రిపుర— 11,26,266 మేఘాలయ— 4,00,000 అస్సాం—56,885, బీహార్—6654, మధ్యప్రదేశ్—21,643.

సమిష్టి విపణిలో బ్రిటన్ చేరికకు ఆరు రాజ్యాల ఆమోదం

బ్రస్సెల్స్, జనవరి 23: సమిష్టి విపణిలో బ్రిటన్, ఐర్లాండ్, డెన్మార్కు, నార్వేల ప్రవేశానికి విపణిలోని ఆరు రాజ్యాలు నిన్న లాంఛనప్రాయంగా ఆమోదం తెలిపాయి.

బ్రిటిష్ ప్రధానిపై సిరా పోసిన జర్మన్ మహిళ

బ్రస్సెల్స్‌లో సంఘటన

బ్రస్సెల్స్, జనవరి 23: యూరోపు ఉమ్మడి మార్కెట్‌లో చేరుటకు సంబంధించిన ఒప్పందంపై సంతకాలు చేసే కార్యక్రమానికి హాజరగుటకు బ్రిటిష్ ప్రధాని ఎడ్వర్డ్ హీత్ నిన్న ఇక్కడ ఎగ్మాంట్ రాజప్రాసాదానికి వచ్చినప్పుడు ఆయనపై 31 సంవత్సరాల వయస్సు గల జర్మన్ మహిళా ప్రదర్శకురాలు సిరా పోసింది. ఆయన ముఖం నిండా బట్ట నిండా సిరా పడి, నుదుటిని వున్నిచోటనుంచి మెట్లమీదుగా సిరా కారింది.

తన పేరు కాథెన్‌కూపర్ అనీ, మనస్తత్వవేత్తనీ, అధ్యాపక వృత్తిలో ఉంటున్నానని ఆమె తెలియజేసింది.

శ్రీ హీత్ రాజప్రాసాదంలోనికి ప్రవేశించినప్పుడు, ఆమె తన చేతినుంచిలోనుంచి ఒక సీరాబుడ్డిని బయటకు తీసి, బ్రిటిష్ ప్రధానిపై ఒలకబోసింది.

తాను స్టాక్‌హామ్‌కు చెందిన "ఇంగ్లాండ్— స్వీడన్ టెబ్లాయిడ్" అనే పత్రిక విలేకరినని చెప్పుకుని, ఆమె ప్రెస్ పాస్ సంపాదించింది.

ఆమెను తక్షణమే పోలీసులు అరెస్టు చేశారు.

ఒంటిని శుభ్రం చేసుకోవేందుకు శ్రీ హీత్‌ను వేరొక గదిలోకి తీసుకుని వెళ్లారు. వేరే దుస్తులు వచ్చేలోగా ఆ గదిలోనే ఉండవలసి వచ్చింది. అంతకుముందు, "నిజానికి నిలబడవలసినదిగా హీత్‌ను సవాలు చేస్తున్నాను" అనే శీర్షికతో, ఆమె ఒక పత్రికా ప్రకటనను పంపిణీ చేసింది.

లండన్‌లోని కోవెంట్ గార్డెన్ మార్కెట్ ప్రాంతంలో తన స్థలాన్ని లండన్ నగర అధికారులు, తన అనుమతి లేకుండా అంతర్జాతీయ సమావేశ కేంద్రం భవన నిర్మాణానికి తీసుకున్నారు అని ఈ జర్మన్ వనిత ఆ ప్రకటనలో తెలియజేసింది.

వరద నిరోధానికి భారత్ బంగ్లాదేశ్‌ల ఉమ్మడి కృషి

కె. ఎల్. రావు సూచన: విద్యుచ్ఛక్తి వ్యవస్థలను కూడా కలపవచ్చునని సూచన

న్యూఢిల్లీ, జనవరి 23: తమ ప్రాంతంలో వరద నిరోధ సమస్యను ఎదుర్కొనుటకు భారత, బంగ్లాదేశ్‌లు రెండు దేశాలలోను ప్రవహించే ఉమ్మడి నదీ ప్రవాహాల విషయమై సంయుక్త పరిశీలన జరుపవచ్చని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్నిక్కడ సూచించారు.

బంగ్లాదేశ్ జల విద్యుచ్ఛక్తి అభివృద్ధి బోర్డు చైర్మెన్ శ్రీ బి. ఎస్. అబ్బాస్‌తో చర్చ జరిపిన సందర్భంలో అనూహ్య చేశారు. శ్రీ అబ్బాస్, ఇక్కడకు పరిశీలన దృక్పథంతో వచ్చినట్లే వచ్చారు.

రెండుదేశాల విద్యుచ్ఛక్తి వ్యవస్థలను కూడా అనుసంధించే విషయం పరిశీలించదగినదనీ, ఆ విధంగా మిగులు విద్యుచ్ఛక్తిని పరస్పరం పంపిణీ చేసుకోవచ్చునని, అత్యవసర స్థితిలో వినియోగించుటకు వీలవుతుందనీ డాక్టర్ రావు పేర్కొన్నారు.

భారత్, శ్రీలంకల మధ్య కూడా విద్యుచ్ఛక్తి వ్యవస్థలను అనుసంధించే విషయం పరిశీలనలో వుందని ఆయన చెప్పారు.

శ్రీ అబ్బాస్‌తోపాటు యీ చర్చలలో బంగ్లాదేశ్ దవుత్య కార్యాలయం కార్యదర్శి శ్రీ షహాబుద్దీన్ పాల్గొన్నారు.

వరదనిరోధం, విద్యుచ్ఛక్తి, నీటిపారుదల సమస్యల విషయంలో డాక్టర్ కె. ఎల్. రావు మార్గదర్శకత్వం కోసం చూస్తున్నామని, శ్రీ అబ్బాస్ శ్రీ కె. ఎల్. రావుతో చెప్పారు.

డాక్టర్ రావు నీటిపారుదల విద్యుచ్ఛక్తి విషయాలలో అంతర్జాతీయ రంగంలోనే ప్రముఖులు. బంగ్లాదేశ్ అవతరణతో, ఇతోధిక సహకారంలో వున్న అటంకాలు అవశ్యమయ్యాయని డాక్టర్ రావు అన్నారు.

అత్యుత్తమంగా పరస్పర ప్రయోజనాలకు పనులను నెరవేర్చే పద్ధతులు కనుగొనుటకై కృషి చేయటం తేలిక అని డాక్టర్ రావు పేర్కొన్నారు.

సహకార సంబంధమైన పద్ధతిలో ప్రణాళిక విధంగా పాడుపు పద్ధతితో జరపాలని అన్నారు.

మౌలానా భషానీ బంగ్లాదేశ్ చేరిక

నేషనల్ అవామీపార్టీ నాయకుడు

ఢాకా, జనవరి 23: జాతీయ అవామీ పార్టీ అధ్యక్షులు మౌలానాఅబ్దుల్ హమీద్ ఖాన్‌భషానీ, నిన్న మైమన్‌సింగ్ జిల్లాలోని టాంగైల్‌ఘాట్ చేరుకున్నారు.

90 సంవత్సరాల యీ వృద్ధ నాయకుడు భారత్‌లో మేఘాలయలోని దాలూ నుంచి స్వతంత్ర బంగ్లాదేశ్‌లో అడుగు పెట్టారు.

హోలువాహాట్‌లో శ్రీ భషానీకి మైమన్‌సింగ్ జిల్లా డెప్యూటీ కమిషనర్ శ్రీ ఖాజా జహాంగీర్ తారుని స్వాగతం యిచ్చారు.

శ్రీ భషానీ ఆయన స్నేహితులైన తంగాయిల్‌కు వెడుతున్నారని డెప్యూటీ కమిషనర్ తెలియ జేశారు.

బంగ్లాదేశ్ విమోచన ఆయన తరువాత కూడా చికిత్స నిమిత్తం శ్రీ భషానీ, భారత్‌లోనే వుండిపోయారు.

న్యూఢిల్లీలో ఆయన చికిత్స చేయించుకొన్నారు.

అత్యంత సచిత్ర వారపత్రిక చదవండి!

సంపూర్ణ ఆరోగ్యం పొందండి

శాస్త్రీయ పద్ధతులలో శస్త్రచికిత్స లేకుండా పూర్తి ఆరోగ్యాన్ని పొందుటకు పెళ్ళు పెద్ద లిస్తు (గుప్త రోగ [illegible] పరిష్కరించండి.

(20 సంవత్సరాల అనుభవం.)

డా. రాయ్ (గవర్నమెంటు రిజిస్టర్డు)

నీరసము, నరముల బలహీనత చికిత్స ద్వారా నయంచేసుకొని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతం చేసుకోండి. నరముల బలహీనతను మందుల ద్వారానే కాక విద్యుత్ చికిత్స వల్ల కూడా నయం చేయబడును.

సంప్రదించువేళలు: ఉ 8.00 నుండి 1.00 వరకు, సా. 4.00 నుండి రా. 9.30 వరకు.

రాయ్ మెడికల్ హోల్

బ్రాంచి ఆఫీసు : మొదటి అంతస్తు, గాంధీనగరం, అంబాలాటాకీసు ఎదుట.

విజయవాడ—3.

హెడ్‌ఆఫీసు : మొదటి అంతస్తు, పెయింట్‌హౌస్ రోడ్, మహాపాలాటాకీసువద్ద, సికింద్రాబాద్ (ఫోను : 72184)

మద్రాస్ 8వ అసిస్టెంటు సిటీ సివిల్ జడ్జి కోర్టు—O.S. No. 2526/1971

వాది : శ్రీ వలినియుపు ట్రాన్స్‌పోర్టు తరపున పార్టనర్ పి. త్యాగరాజన్.

ప్రతివాది: శ్రీ అడుసుమల్లి గంగాధరరావు.

రు. 2571—84 ల మొత్తమును రాబట్టుకొనుటకై వాదికి దాఖలు చేయబడిన పై దావా, ప్రతివాది కోర్టుకు హాజరగుటకై తేది 9—2—72 ఉ. 11 గంటలకు వాయిదా వేయబడియున్నది. అట్లు అవాదు ప్రతివాది హాజరుగానిచో దావా ఎక్సుపార్టీగా తీర్మానించబడును.

జి. రాజన్ & ఆర్. బాలకృష్ణన్,
వాది తరపు అడ్వకేట్లు, మద్రాసు.

తిరుపతి మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ క్రింద కనుబరచిన పనులకు పనివ్యక్తులు సీలు చేయబడిన టెండరు 15-2—72 తేదీ సాయంత్రము 4 గంటలకు మునిసిపల్ కమిషనరు వార్కి లేక అనుమతి పొందినవార్కి గాని యిచ్చుకొన వచ్చును. మునిసిపల్ ఆఫీసులో రిజిస్టరు కాబడిన కంట్రాక్టర్ల వద్దనుండి టెండర్లు తీసుకొనబడును. ఆలోచన సాయంత్రము 4—30 గం.లకు హాజరులో వున్న టెండరుదార్ల సమక్షములో తెరువబడును.

పదరు షెడ్యూలు ఆఫీసు పని చేయు వేళలయందు 14—2—72 తేదీలోపల మునిసిపల్ ఇంజనీర్ వెల్లించి టెండరు షెడ్యూలు పొందవచ్చును. టెండరు ధరావత్తు సొమ్ము వెల్లించి రసీదు టెండరులో జతపరచవలయును. అట్లు రాని టెండర్లు విరాకరించబడును. ఇతర వివరములు తెలుసుకొనుగోరువారు మునిసిపల్ యింజనీరు వారి ఆఫీసు పని చేయు వేళలయందు అడిగి గాని లేక వ్రాత మూలకముగాని తెలుసుకొనవచ్చును. ఏ టెండరైనను ఏ కారణము తెలుపకనే త్రోసివేయుటకు కౌన్సిల్ లేక కమిటీ వార్కి అధికారము కలిగియున్నది. టెండర్లు ఆమోదము పొందిన పిమ్మట తదుపరి కట్టవలసిన టెండరు డిపాజిట్టు అగ్రిమెంటు నిర్ణయించిన కాలములో చేయని యెడల, ముందు కట్టిన డిపాజిట్టు కోల్పోవుదురని తెలుపడమైనది.

వరుస నెం.	పనియొక్క పేరు	ఎస్టిమేటు మొత్తము	మొదటి డిపాజిట్టు మొత్తం	టెండర్లు అగ్రిమెంటు	పని పూర్తి కాలం
1	2	3	4	5	6
		రు.	రు.	రు.	
1.	పెద్దకాపు లేఅవుట్‌లో 3వ క్రాసు రోడ్డుకు సిమెంటు రోడ్డు వేయుటకు.	15,000	378	5.15	2 నెలలు
2.	టి.పి.ఏరియా మెయిన్‌రోడ్డుకు టి.పి.పి. యస్. హైమ్కూలు ప్రక్కన సిమెంటు రోడ్డు నుండి బర్మాషెల్ పెట్రోలు బంకు వరకు 4॥ సిమెంటు రోడ్డు వేయుటకు.	15,000	378	5.15	2 నెలలు
3.	ప్రకాశ్ టాకీసు కు ప్రక్క నున్న రోడ్డుకు, తారుకోటు వేయుటకు.	14,800	375	5.15	2 నెలలు
4.	గాంధినగర్‌లో ఉత్తర మెయిన్ రోడ్డుకు 4॥ మందమలో అనగా త. నెం. 18.1.400 నుండి, 419 వరకు సిమెంటు రోడ్డు వేయుటకు.	13,000	325	5.15	2 నెలలు
5.	గాంధి నగర్‌లో ఉత్తర మెయిన్ రోడ్డుకు అనగా త.నెం. 419 నుండి త. నెం. 400 వరకు 4॥ మందముతో సిమెంటు రోడ్డు వేయుటకు.	13,000	325	5.15	2 నెలలు
6.	జగన్నాథపురం రోడ్డుకు, దొడ్డాపురం పిలో యాదవవీధి వరకు సిమెంటు రోడ్డు వేయుటకు.	13,500	338	5.15	2 నెలలు
7.	గాంధిరోడ్‌జంక్షన్‌నుండి పోలీసుస్టేషన్ వరకు తారుతో సీలుకోటు వేయుటకు.	15,000	375	5.15	2 నెలలు
8.	పద్మావతి రోడ్డునుండి పోలీసుస్టేషన్ వరకు తారు సీలు కోటు వేయుటకు.	14,900	373	5.15	2 నెలలు
9.	నరసింహతీర్థం చెరువుకు వెళ్లే రోడ్ టాంకు కట్ట, కొంతాయి కుదుపు యుములు వేయుటకు.	15,500	388	5.15	2 నెలలు
10.	కృష్ణమ నాయుడు గుంట శ్మశానము నకు, దక్షిణ పడమర, రెండు వైపుల ప్రహరీ గోడ కట్టుటకు.	14,400	360	5.15	2 నెలలు
11.	రాములవారి దక్షిణ హాడ వీధికి, చిప్పంగడి వీధి నుండి, తూర్పు హాడ వీధి వీధివరకు 4॥ మందములో సిమెంటు రోడ్డు వేయుటకు.	22,400	560	10.30	2 నెలలు
12.	రాములవారి, ఉత్తరహాడ వీధికి, చిప్పంగడి వీధి నుండి కొండా వీధి వరకు 4॥ మందములో సిమెంటురోడ్డు వేయుటకు.	31,000	525	10.30	2 నెలలు

తిరుపతి మునిసిపాలిటి.
తేది 7—1—72.

(సం) జి. రామమూర్తి,
కమిషనరు.

లుంగీలకును జెబురుమాళ్ళకును

REGD. TRADE MARK

80' x 80'

మద్రాసు సిరుకూటి కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
51, అర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు-1

తంబు

SCI

The Shipping Corporation Of India Ltd

స్టీల్‌క్రెట్ హౌస్, దినసా వాడా రోడ్డు, బొంబాయి-20

టి.ఎస్.ఎస్. "స్టేట్ ఆఫ్ బాంబే"

మద్రాసు / పోర్టు బ్లెయిర్

పై నౌక మద్రాసు నుండి ఇప్పుడు పోర్టు బ్లెయిర్‌కు 28-1-1972 తేదీ మధ్య 12 గంటలకు బయలుదేరును.

నౌకలో ఎక్కు నిర్వాట్లు తేది 25-1-72 న 9 గంటకు ప్రారంభమగును.

ప్రయాణీకులు తమ టిక్కెట్లను నౌక రేవు వద్దనుండు 48 గంటలకు ముందుగా తీసుకోవలెను.

ధరాగా నవలసిన 23—1—1972 తేది మధ్యాహ్నం 12 గంటలలోగా తమ వేయుకొనుట. తీసుకున్న సరుకులు తదాగాకు అంగీకరించబడవలయును మరియు అంగీకరించకోవలెను.

ఇతర వివరములకు యేజంట్లతో సంప్రదించి గోరవమైనది.

ఏజెంట్లు :

మెస్సర్స్ కె.పి.వి. షేక్‌మహమ్మద్ రౌథర్ & కం. ప్రైవేట్ లిమిటెడ్
41, లింగిచెట్టి వీధి, మద్రాసు—1.

ఫోన్: 25756 — 3 లైనులు తంతి: "SHIPINDIA"

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

వర్కిస్ వర్క్స్ డిపార్టుమెంటు

కృష్ణా గోదావరి డెల్టా స్కీము

టెండరు నోటీసు నెం. 3/71—72

ఈ క్రింద వివరించిన పనులకు రిజిస్టర్డు క్లాస్ I, క్లాస్ II, మరియు క్లాస్ III కంట్రాక్టర్ల నుండియు మరియు ప్రఖ్యాతి గల వర్తకులనుండియు సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి., స్పెషల్ డ్రెయినేజి సర్కిల్, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ వారిచే, వారి ఆఫీసునందు తేది 17—2—1972 సా. 3—30 గంటల వరకు విడివిడిగా సీల్డు టెండర్లు అందుకొనబడును.

టెండర్లు అదేదినము సా. 4 గంటలకు తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	ఎస్టిమేటు మొత్తము	కంట్రాక్టు సెక్యూరిటీ	పని పూర్తి కాలము	టెండరు ఫారము ఖరీదు (తిరిగి యివ్వబడదు)
1		3	4	5	6
		రు.			రు. పై.
1.	గోదావరి తూర్పు డెల్టాలో తుల్య భాగా డ్రైన్ 20.8 కి. ఎం. మొదలు 26.94 కి ఎం (13 5 నుండి 16 6 + 470మై.లు) వరకు అభివృద్ధి పనులు	3,310	శే 2	3 నెలలు	15.45
2.	—డిటో— పని 26.94 కి ఎం నుండి 34.4 కి ఎం వరకు (16,6 + 470 మై. నుండి 21,4 మై వరకు)	3,560	శే 2	3 నెలలు	15.45
3.	—డిటో— పని 34.4 కి ఎం నుండి 41,04 కి ఎం వరకు(21/4మై నుండి 25/5+125 మై. వరకు)	3,500	శే 2	3 నెలలు	15.45
4.	—డిటో— పని 41.04 కి ఎం నుండి 47.44 కి ఎం వరకు 25 5+125 నుండి మై 29/5+132 వరకు)	3,670	శే 2	3 నెలలు	15.45
5.	తుల్యభాగా డ్రెయిన్ 41.6 కి ఎం నుండి 43.8కి ఎం వరకు (26 0 మై

దురుసుగా కార్లు నడిపే డ్రైవర్లు చెప్పుచున్నారు ఫైర్‌స్టోన్ దృఢమైన టైర్



ఎక్కువదైర్ఘ్య పెడక కోసం, అధిక మరియు ఎక్కువ రీట్రెడ్‌లు వేయుటకు కానీ అవకాశం కోసం మూడంతల బలిష్టమైన నిర్మాణం.

ఫైర్‌స్టోన్

ఫైర్‌స్టోన్ మీ సమీపమునగల ఫైర్‌స్టోన్ డీలరును నేడే చూడండి.

సిఫారసు చేయబడిన ఫైర్‌స్టోన్ ప్యాసెంజర్ కారు టైర్ సిల్లర ధరలు.

అంబాసడర్ 5.90-15 తెలుపు నలుపు 6 పి.ఆర్. రూ. 174-99 5.90-16 నలుపు 6 పి.ఆర్. రూ. 155. 39 లోడినో టాక్సీ స్పెషల్ 5. 90-15 నలుపు 6 పి.ఆర్. రూ. 170-92 ఫియట్ 5. 20-14 తెలుపు, నలుపు 6 పి.ఆర్. రూ. 149. 99 స్టాండర్డ్ 5.60-13 తెలుపు,నలుపు 6 పి.ఆర్. రూ. 164-57; 5. 20-13 తెలుపు. నలుపు 6 పి.ఆర్ రూ. 159-95 విల్లీస్ జీప్ 6.00-16 GGND 6 పి ఆర్. రూ. 221-13 (అమ్మకపు పన్ను మరియు స్థానిక పన్నులు అదనం.)

"ఒక మహోన్నత వ్యక్తిని కోల్పోయాం"

స్వామి రామానందతీర్థకు రాష్ట్రపతి గిరి జోహార్లు

న్యూఢిల్లీ, జనవరి 23 : స్వామి రామానందతీర్థ మరణంతో మనం ఒక మహా వ్యక్తిని కోల్పోయాం అని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి చెప్పారు.

శ్రీ గిరి ఆంధ్రప్రదేశ్ గవర్నరుకు ఒక సందేశం పంపుతూ, గొప్ప దేశభక్తుడు స్వామి రామానందతీర్థ మరణవార్త విని ఎంతో విచారించాను. ఆయన నాకు నాలుగు దశాబ్దాలుగా తెలుసు. ఆయన గొప్ప స్వాతంత్ర్య యోధుడు. దమన విధానానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలకు ఆయన నాయకత్వం వహించారు. రైల్వే కార్మిక ఉద్యమాలలో మేము ఉభయులము కలిసి పనిచేశాం. మేము అఖిలభారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఆయన సి. ఐ. టి. రైల్వే యూనియన్ నాయకుడుగా ఉన్నారు. ఆయన మరణంతో మనం ఒక మహా వ్యక్తిని కోల్పోయాం అని పేర్కొన్నారు.

శ్రీ సుంకరనత్యనారాయణ సంతాపం

విజయవాడ, జనవరి 23: ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుంకర సత్యనారాయణ శ్రీ రామానందతీర్థ మృతి పట్ల సంతాపం ప్రకటిస్తూ, "వారి మృతి వార్త విని చేనెంతో బాధపడ్డాను. పాత హైదరాబాద్ సంస్థాన స్వతంత్ర పోరాట నాయకులైన అగ్రగాములలో ఆయనఒకరు.

హైదరాబాద్ సంస్థాన ప్రజల స్వతంత్ర ఉద్యమానికి నాయకత్వం వహించి విజయాన్ని సాధించారు. ఆయన నిస్వార్థ కార్యకర్త, ఆదర్శప్రాయుడైన నాయకుడు. వారి మృతి దేశానికి తీవ్ర నష్టం అని జోహార్లర్పించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తున్నాను అని వారు పేర్కొన్నారు.

శ్రీ హ్మద్ ఇస్మాయిల్ సంతాపం

స్వామీరామానంద తీర్థ మరణానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ తాత్కాలిక సంఘం అధ్యక్షుడు శ్రీ మహమ్మద్‌ఇస్మాయిల్ ఒక ప్రకటన చేశారు.

తెలుగు ప్రజల సమైక్యతకు శ్రీ తీర్థ నిరుపమానమైన సేవ చేశారని జోహార్లు అర్పించారు.

త్యాగానికి సేవాతత్పరతకు శ్రీతీర్థ జీవితము ఆదర్శ ప్రాయమైనదని శ్రీ ఇస్మాయిల్ వివరించారు. శ్రీ తీర్థావృతి పేద ప్రజలకు తీరనిలోటు అని ఆయన అన్నారు.

పాక్‌తో బంగ్లాదేశ్ సంబంధాలు అసాధ్యం

భుషాని ప్రకటన: పాక్ దుండగుల ఘోరాలను ఎన్నిశతాబ్దాలైనా మరువలేమని వివరణ

దక్షిణసాల్మారా (ఉస్సాస్), జనవరి 23: పాకిస్తాన్‌తో బంగ్లాదేశ్‌కు ఎన్నిశతాబ్దాలైనా ఇకపై సంబంధాలుండజాలవని జాతీయఅవామీ పార్టీ అధ్యక్షుడు మౌలానా అబ్దుల్‌హమీద్ ఖాన్‌భాషాని చెప్పారు.

శ్రీ భషాని స్వదేశానికి తిరిగి వెడుతూ ఇక్కడికు సరి కిలోమీటర్ల దూరంలోవున్న పకీర్‌గంజిలో విన్న పెద్ద బహిరంగ సభలో మాట్లాడుతూ పై విధంగా చెప్పారు.

శ్రీ భషాని తమ ప్రసంగంలో యింకా యిలా చెప్పారు :

పాకిస్తాన్‌తో ఏదో ఒక విధంగా సంబంధాలు కలిగి వుండాలని భుట్టో కోరారు. కాని ఈ నాడు అది కేవలం అసాధ్యమైన విషయమేగాక, ఎన్నివందల సంవత్సరాలైనా ఆ పని సాధ్యంకాదు. పాకిస్తానీయులు జరిపిన ఘోరకృత్యాలను బంగ్లాదేశ్ ప్రజలు ఎన్నటికీ మరచిపోలేరు.

రావణాసురుని దుష్కృత్యాలను జ్ఞాపకం చేసుకొనడానికి హిందువులు దసరానాడు రావణాసురుని బొమ్మను ఏలా తగులబెడతారో, అదే విధంగా, పాకిస్తానీయులు జరిపిన దురంతాలను బంగ్లాదేశ్ ప్రజలు కూడా శతాబ్దాల తరబడి గుర్తుంచు కుంటారు.

ఎజిప్‌చేసిన దురంతాలను ముస్లింలు ముహరంపండు గుర్తు చేసుకుంటున్నారు. ఎజిప్‌దుష్కృత్యాలు తలుచుకుని ముస్లింలు ఆలోజన గుండెలు బాదుకుని విలపిస్తారు.

30 లక్షల మంది ప్రజలను పాక్ ముష్కరులు దారుణంగా హత్య చేసిన విషయాన్ని మనం మరువలేము. నాడు కోట్లు మంది ప్రజలను ఇల్లువాకిలి లేకుండాచేసిన ఘోరాలను మనం మరువలేము. ఇళ్ళను తగులబెట్టి, ధ్వంసంచేసిన వారణాసిమామిడి మనం మరువలేము అని భషాని ఆవేశంతో చెప్పగానే బహిరంగ సభకు వచ్చిన ప్రజలు హర్షధ్వానాలతో లోదిందారు.

భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి భారత ప్రజలకేగాక, అణచివేయబడుతున్న మానవాళికి మహానాయకురాలని భషాని అభివర్ణించారు.

భారత ప్రజలు శ్రీమతి గాంధి నాయకత్వంలో పురోగమించగలరని తాను ఆశిస్తున్నానన్నారు.

గతయేడాది మార్చిలో జరిగిన కర్ఫ్యూలంలో ఢాకాలో తాను ఇంటిలో కనిపించనందున పాక్‌ముష్కరులు ఇంటిలో ప్రవేశించి తన భార్యను, చిన్నకుమార్తెను ఏ విధంగా బీభత్సకాండలు చేసినదీ భషాని వివరించారు.

తనభార్యను, కుమార్తెను పాక్‌దుండగులు దారుణంగా కొట్టి, ఉయటకు ఈడ్చి గెంటివేశారని, తన భార్య, బిడ్డ 27 రోజులు కాలినడకన ప్రయాణంచేసి వారి అన్నగారింటికి చేరి ఆశ్రయం పొందారని ఆయన తెలిపారు.

పాక్ నౌక భైరవ్‌లోని బెంగాలీ సిబ్బంది విడుదలకు షరతు

సింగపూరు, జనవరి 23 : కాంట్రాక్టు షరతులన్నింటిని అమలుజరిపిన తరువాత కావాలంటే నౌకలోని వెళ్లిపోవచ్చునని పాకిస్తాన్ వాణిజ్య నౌక భైరవ్‌లోని 19 మంది బెంగాలీ నావికులకు తెలియజేయటం జరిగింది.

తమ ఇష్టానికి విరుద్ధంగా నౌకలో తమను నిర్బంధించారనీ, ఈ నౌక కరాచీ చేరితే తమ ప్రాణాలకు ముప్పు కలుగవచ్చునని తాము భయపడుతున్నామనీ ఈ సిబ్బంది లో ఇద్దరు ఫిర్యాదు చేశారు.

నావికులు సంతకం చేసిన కాంట్రాక్టు ప్రకారము కరాచీలో తప్ప ఇంకే దీవిలోనైనా నౌకనుండి వెళ్లి పోదలచిన నావికులు, వారి స్థానే నియమించే కొత్త సిబ్బందికి అయ్యే ఖర్చును భరించాలని ఉన్నట్లు నౌక ఏజెంట్లు పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించడానికి డానిష్ ప్రభుత్వ నిర్ణయం

కోపెన్‌హాగెన్, జనవరి 23 : బంగ్లాదేశ్‌ను దవ్యత్యరీత్యా గుర్తించాలని డానిష్ ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు విదేశాంగమంత్రి శ్రీ నుడ్‌బోర్జ్ ఆండర్సన్ నేడు ప్రకటించారు.

అయితే ఈ సూచన రాజ్యంలో ఎప్పుడు దవ్యత్య సంబంధాలు ఏర్పరచుకోవాలో ఇంకా నిర్ణయం కాలేదని ఆయన తెలిపారు.

9 మంది ముస్లిం నాయకుల విడుదల

హైదరాబాద్ జనవరి 23 : ఇటీవలి భారత్—పాకిస్తాన్ యుద్ధ సమయంలో అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేసిన తొమ్మిదిమంది ముస్లిం నాయకులను నిన్నరాత్రి యిక్కడ విడుదల చేశారు. వీరిలో ఇత్తిహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ వహీద్ ఒవాసి, శాసన సభ్యుడు శ్రీ సలాహుద్దీన్ ఒవాసి, తమీర్—ఎ—మిల్లత్ అధ్యక్షుడు శ్రీ ఖలీలుల్లాహుస్సేని, జంతే ఇస్లామీ నాయకుడు అబ్దుల్‌రజాక్ ప్రభృతులు ఉన్నారు.

---:o:---

న్యూఢిల్లీ, జనవరి 23 : బెంగుళూరు—గుంతకల్లు పట్టణాల మధ్య బ్రాడ్‌గేజి రైలు మార్గం నిర్మాణం జనవరి 24న ప్రారంభం అవుతుంది.

రైల్వేల మంత్రి శ్రీ కె. హనుమంతయ్య ఈ పథకానికి ప్రారంభోత్సవము జరుపుతారు.

వజ్రాలు
వజ్రాలు
వజ్రాలు
బంగారు నగలు
బంగారు నగలు
బంగారు నగలు
వెండి సామాగ్రి
వెండి సామాగ్రి
వెండి సామాగ్రి

వీకమ్‌సీ జ్యూయలర్స్

■ 112, నేతాజీ రోడ్, మద్రాసు-1 ఫోన్ : 31408
■ 123, మౌంట్ రోడ్, మద్రాసు-6 ఫోన్ : 86242



క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రతిఆట ప్రదర్శింపబడుతోంది!

నవకోరస్ ఇయిలీ నెడవక

హరేరామ హరేకృష్ణ

అమ్మకము ! గొప్ప అమ్మకము !! తగ్గింపు ధరలు !

26-1-72 నుండి ప్రారంభము

చీరలు, షర్టింగులు, సూటింగులకు

20% నుండి 25% వరకు

గొప్ప తగ్గింపు ధరల అమ్మకము

ధన్ రూప్స్

(బొంబాయి & సికింద్రాబాదు)

ఎ ఇ. ఎల్. తర్చి బిల్డింగ్సులో

(బి.ఇడి.కళాశాల సమీపం) బ్రాంచి : గుంటూరు

మా ఖాతాదారులకు, అభిమానులకు, కొనుగోలుదార్లకు రిపబ్లిక్‌దినోత్సవ సందర్భముగ శుభాకాంక్షలు తెలుపుతూ, దీపావళిపండుగలకు తగ్గింపుధరలను సగర్వంగా ప్రకటిస్తున్నాము.

లక్కీ నెంబర్ డ్రా లో బహుమతులు ప్రత్యేక ఆకర్షణ !

ఇది ప్రతి యొక్కరికి సదవకాశము !!

Suryana

శభాష్! మనఃపూర్వక స్వాగతం!

స్టేట్ బ్యాంక్

ARTARS-4. 249 TL

బంగ్లాదేశ్ ప్రభుత్వానికి ఆయుధాలు అప్పగింత

— విద్యార్థి సంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 23 : తమ వద్దనున్న ఆయుధాలన్నిటిని ప్రభుత్వానికి అప్పగించాలని బంగ్లాదేశ్ విద్యార్థి సంఘం నిశ్చయించింది.

ఈ సంఘంలో ఐదు లక్షల మంది సభ్యులు ఉన్నారు. ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ నూరుల్‌అమీన్ నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ముక్తివాహిని సభ్యులలో అరవైశాతం మంది విద్యార్థులే నని, షేక్‌ముజిబుర్‌రహ్మాన్ అభివృద్ధికి అనుగుణంగా వారంతా ఆయుధాలను ప్రభుత్వానికి అందజేస్తారనే తాము విశ్వసిస్తున్నామని అన్నారు.

విద్యార్థులు లుంపెన్‌లు తమ శక్తిని దేశపునర్నిర్మాణానికి వినియోగించగలరని ఆయన తెలిపారు.

వార్సాలో జరిగే అంతర్జాతీయ విద్యార్థి సంఘాల కార్యవర్గ సమావేశంలో పాల్గొనేందుకు వెడుతూ శ్రీ అమీన్ ఇక్కడకు వచ్చారు.

బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ సైన్యాలుజరిపిన అత్యాచారాలను వార్సా సమావేశంలో వివరించి, బంగ్లాదేశ్‌కు వివిధ దేశాల గుర్తింపు కోసం ప్రయత్నం చేయగలమని ఆయన తెలిపారు.

బంగ్లాదేశ్ విముక్తి పోరాటాన్ని యుధాతథంగా ప్రచారించినందుకు భారతీయ పత్రికలకు శ్రీ అమీన్ కృతజ్ఞత తెలిపారు.

బంగ్లాదేశ్‌లో సహాయ కార్యక్రమాలు

రు. 16 కోట్లు మంజూరు

ఢాకా, జనవరి 23 : ఈ ఏడాదిలో బంగ్లాదేశ్‌లో సహాయ కార్యక్రమాలకు ప్రధాని షేక్ ముజిబుర్‌రెహమాన్ 16 కోట్ల రూపాయలు మంజూరు చేశారు.

ఈ డబ్బును ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో ఖర్చు చేస్తారు. ఈ కార్యక్రమం వెంటనే ప్రారంభమవుతుంది.

ఈ సహాయ కార్యక్రమం క్రింద పని లేని వారికి ఉపాధి పదుపాయం కలిగించబడుతుంది. ఇంకా అనేక కార్యక్రమాలు అమలు జరుపబడుతాయి.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd, by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada—3 Editor S. Sambhu Prasad. Phone: Vijayawada 75667 & 75226

విశ్వవిద్యాలయాల విరాళ సంఘం సభ్యులుగా ముగ్గురు వైస్‌ఛాన్సలర్లు

న్యూఢిల్లీ, జనవరి 23 : మూడు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులను విశ్వవిద్యాలయాల విరాళాల సంఘంలో సభ్యులుగా కేంద్రం నియమించింది. వీరు (1) డా. జార్జిజాకబ్ (కేరళ విశ్వవిద్యాలయం), (2) డా. జె. ఎన్. ధన్ (జమ్ము విశ్వవిద్యాలయము), (3) డా. సరూప్‌సింగ్ (ఢిల్లీ విశ్వవిద్యాలయం).

శ్రీ జాకబ్ నియామకం 1971 డిసెంబరు 29 నుండి, శ్రీ ధన్ నియామకం 1972 జనవరి 15, శ్రీ సరూప్‌సింగ్ నియామకం 1972 ఫిబ్రవరి 1 నుండి అమలులోకి వస్తాయి.

---:o:---

రంగనాథ స్వామి గుడిలో చోరీ అయిన నగల పట్టివేత

జైపూరు, జనవరి 23 : అజ్మీరు సమీపంలోని పుష్కర్‌లో గల రఘునాథస్వామి దేవాలయంనుండి తస్కరించబడిన రెండు లక్షల రూపాయలకు పైగా విలువగల నగలు కొద్ది రోజుల క్రిందట పోలీసులకు పట్టుబడినట్లు తెలుస్తున్నది.

ఈ కేసు సందర్భంగా లభించిన ముగ్గురిలో ఒకరు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఈ నగలు పట్టుబడినవి.

ఆరు నెలల క్రిందట ఈ దుండగులు గోడలు దూరి గుడిలో ప్రవేశించి నగలను దొంగిలించారు.

---:o:---

ఎస్. ఎస్. పి. వారికి కాంగ్రెస్ టికెట్‌లు

భరత్‌పూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుని విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 23 : అల్వర్, భరత్‌పూర్ శాసనసభ నియోజకవర్గాలలో కాంగ్రెసు అభ్యర్థులుగా ఇద్దరు ఎస్. ఎస్. పి. శాసనసభ్యులు శ్రీ నరసింగ్, శ్రీ ముకుంద్ బిహారీలాల్‌ను రాష్ట్ర సంఘం తమస్థానాలకు నిలబెట్టినందుకు భరత్‌పూర్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ హరిసింగ్ నిరసన తెలిపారు.

నమ్మకానికి పెట్టింది పేరు సుదర్శన్ చిట్ ఫండ్ సంస్థ



ఖాతాదారులకూ, సంస్థకూ మధ్య నమ్మకానికి, సహకారానికి పెట్టింది పేరు — సుదర్శన్ చిట్ ఫండ్ సంస్థ

ఈనాడిది చిట్ ఫండ్ సంస్థల్లోకెల్ల పెద్దది. చాల శాఖలతో ఎంతో విస్తృతమయింది. ఏడాది టర్నోవర్ వ్యాపారం 40 కోట్ల రూపాయలకు మించివుంది.

ariga: 2971

SUDARSAN TRADING COMPANY LTD. REGD. OFFICE: CALICUT-2

సుదర్శన్ చిట్ ఫండ్స్

సుదర్శన్ ట్రేడింగ్ కంపెనీ లిమిటెడ్ విభాగం

సెంట్రల్ ఆఫీస్: సుదర్శన్ బిల్డింగ్స్, వైట్స్ రోడ్, మద్రాస్-14

రిజిస్టర్డ్ ఆఫీస్: కాలికట్-2.